వైద్యంలో అణుశక్తి వినియోగం:ప్రముఖఅమెరికా వైద్యుని అభిప్రాయాలు —2 వ పేజీ

ఆంధ్రపత్రిక

ప్రత్యేకంగా రాయచూరు తెలుగు జిల్లాను ఏర్పాటు చేయాలని సూచన —5 వ పేజీ

THE ANDHRA PATRIKA · MADRAS సంపుటం 41. సంచిక 69 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 11-6-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

318840

జులై 5 నుంచి గుంటూర్లో హైకోర్టు ఏర్పాటుకు రాష్ట్రపతి ఉత్తర్వు

కేంద్ర ప్రభుత్వ ప్రకటన

కర్నూలు, జూన్ 9: 1954 జూలై 5-వ తేదీనుంచి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టు ఏర్పాటు చేయబడుతుందని భారత ప్రభుత్వం ఈవేళ ఒక ప్రకటన చేసింది

ఈ ప్రకటనలో యిలా వున్నది

"1954 జూలై 5-వ తేదీనుంచి ప్రత్యేకంగా ఆ రాష్ట్రానికి హైకోర్టును స్థాపించవలెనని సిఫార్సుచేస్తూ రాష్ట్ర శాసనసభ ఒక తీర్మానం చేసినందువల్లనూ, ఆ విధంగా శాసనసభ ఆమోదించిన ఆ తీర్మానాన్ని 1953 లో ఆమోదించబడిన ఆంధ్రరాష్ట్ర చట్టంలోని 28 వ సెక్షన్‌లోని 2 వ సబ్‌సెక్షన్ ప్రకారం రాష్ట్రపతికి పంపించడంవల్లనూ ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టు ఏర్పడవలసిన తేదీని 1954 జూలై 5 వ తేదీగా రాష్ట్రపతి ఇందుమూలకంగా నిర్దేశిస్తున్నారు"

ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు గుంటూరులో స్థాపించబడుతుంది,

ఇండోచైనా యుద్ధ విరమణ పర్యవేక్షణ

సమితినో, కొలంబో సభ దేశాలనో అంగీకరించాలని అమెరికా స్పష్టీకరణ

జెనీవా, జూన్ 9 "ఇండోచైనా యుద్ధవిరమణ పర్యవేక్షణ ఐక్యరాజ్యసమితి అధ్వర్యాన జరగటానికయినా అంగీకరించాలి, లేదా కొలంబో సభలో పాల్గొన్న ఇండియా, ఇండోనీషియా, బర్మా, సింహళం, పాకిస్థాన్‌ల పర్యవేక్షణ కయినా అంగీకరించాలి," అని అమెరికా ప్రతినిధి జనరల్ వాల్టర్ బెడెల్ స్మిత్ నేడిక్కడ 9 రాజ్యాల సమావేశంలో స్పష్టపరిచినట్లు తెలుస్తున్నది

కొలంబోదేశాల పర్యవేక్షణ జరపాలని బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ నిన్నటి రోజే ప్రతిపాదించారు.

నేటి సమావేశంలో పిట్స్మాన్ విదేశాంగమంత్రి స్టూయిస్ కాక్ డిన్ మాట్లాడుతూ పర్యవేక్షణ సమితి అధ్వర్యం కింద జరగవలసిందే కాని, అంతర్జాతీయ సంఘం చేయ వీలు లేదని వాదించారు ఇండియా తటస్థదేశమని సమావేశంలో పదేపదే చెప్పబడుతున్నదనీ, ఆ ఇండియా ప్రతినిధిఅయిన విజయలక్ష్మి పండిట్ యిప్పుడు సమితి అధ్యక్షురాలుగా ఉన్నదనీ ఆయన వాదించారు

అయితే నిజమైన తటస్థదేశాల పూనికనుసేట్లయితే తటస్థదేశాల పర్యవేక్షణకు తాము అంగీకరించగలమని లావోస్ ప్రతినిధి భూమిపానిలోస్ తెలియజేశారు

వాల్టర్ బెడెల్ స్మిత్ తన ప్రసంగంలో తుకింది అంశాలను స్పష్టపరిచారు.

1) కొంబోడియా, లావోస్‌లనుంచి విట్మిన్ సేనలు పూర్తిగా నిష్క్రమించాలి (2) ఉభయ ప్రత్యర్థి పక్షాల సంయుక్త యుద్ధవిరమణ కమిటీలు తటస్థ పర్యవేక్షణ సంఘం కిందనే ఉండాలి (3) తటస్థ పర్యవేక్షణ సంఘం కొలంబో దేశాలతో ఏర్పడాలి లేదా సమితి అధ్వర్యాన ఉండాలి

చైనా ప్రధాని ఉద్ఘాటన

చైనా ప్రధాని చౌఎన్‌లై నేడు సమావేశంలో మాట్లాడుతూ యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో కమ్యూనిస్టు దేశాలకు స్థానంలేనిదే ఒప్పందం అమలుపరచటం అసాధ్యమని స్పష్టపరిచారు.

"కమ్యూనిస్టు దేశాలు తటస్థదేశాలు కావని కొందరు వాదిస్తున్నారు అట్లాగయితే ధనికవాద దేశాలు మాత్రం ఎట్లా కావలవు? ఇంక తటస్థ దేశాలని చెప్పదగినవి ఎవి?

తటస్థదేశంఅంటే ఏమిటో కొరియా యుద్ధవిరమణ సందర్భంలో నిర్ణయించబడ్డది కొరియా యుద్ధంలో పాల్గొనని దేశాలు తటస్థదేశాలేనని అప్పుడు నిర్ణయమయి, దానిప్రకారం పోలెండ్, చెకోస్లవేకియా, స్వీడన్, స్విట్జర్లాండ్‌లతో తటస్థరాజ్యాల పర్యవేక్షణ సంఘం ఏర్పాటుచేయబడ్డది కొరియాలో గుర్తించిన తటస్థరాజ్యాలనే ఇప్పుడు గుర్తించటానికి నిరాకరిస్తే,

(4 వ పేజీ చూడుడు)

తూర్పుపాకిస్థాన్ బర్సియాల్ జిల్లాలో పోలీస్ కాల్పులు

10 మంది మృతి: కర్ఫ్యూ అమలు

కలకత్తా, జూన్ 9: గత గురువారంనాడు బర్సియాల్ జిల్లాలోని పట్వాఖాళీవద్ద పోలీసులు తుపాకీకాల్పులు జరిపినందువల్ల 10 మంది మరణించారనీ, ఈ సందర్భంలో జరిగిన ప్రదర్శనంలో 100 మంది అరెస్టయినారని స్థానిక దినపత్రిక "యుగాంతర్" లో వెలువడిన వార్తలవల్ల తెలుస్తూంది

కాల్పుల అనంతరం ఆప్రాంతంలో 72 గంటలు కర్ఫ్యూ విధించబడినదట.

ఈసందర్భంలో 500 మంది అరెస్టయినారని జుగాంతర్‌లో పేర్కొనబడింది

గవర్నర్ ఇస్కందర్ ప్రకటన

డక్కా, జూన్ 9 తూర్పు పాకిస్థాన్‌లో నేటి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించే నిమిత్తం కరాచీనుంచి ఒక ప్రత్యేక విమానం త్వరలోనే ఇక్కడికి రానున్నదని తూర్పు పాకిస్థాన్ గవర్నర్ ఇస్కందర్ మీర్జా నేడు చెల్లడించారు

నారాయణ్ గంజ్‌లో వారమిల్లు కొట్లాట విషయంలో దర్యాప్తులు చేసే నిమిత్తం ఒక ఉన్నతాధికార సంఘం త్వరలోనే నెలకొల్పబడుతుందనీ, దీనికి హైకోర్టుజడ్జి ఒకరిని అధ్యక్షులుగా ఏర్పరచడం జరుగుతుందనీ గవర్నర్ మీరా ఇవాళ విలేకరుల గోష్ఠిలో చెల్లడించారు

గవర్నర్ పాలన

"తప్పని పరిగా అవసరం అనిపించే కాలానికి మించి ఒక్క రోజు కూడా తూర్పు పాకిస్థాన్‌లో గవర్నర్ పాలన ఉండదని తనకు ఒప్పగించబడిన బాధ్యతా నిర్వహణ పూర్తి కాగానే, తిరిగి పార్లమెంటరీ ప్రభుత్వం ఏర్పడతుంది" అని గవర్నర్ చెప్పారు

"పాకిస్థాన్ ఇపుడు 3 పెద్ద సమస్యల నెదుర్కొంటున్నది ఒకటి కమ్యూనిజం రెండవది మతోన్మాదం మరొకటి యిక్కడ పూర్తిగా నిర్మూలించబడాలి" అని ఆయనఅన్నారు

పాకిస్థాన్‌లో పూర్తిగా శాశ్వతంగా కమ్యూనిస్టు పార్టీ నిషేధించబడాలనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

తూర్పు బెంగాల్‌లో 92 (ఎ) సెక్షను అమలులో ఉండగా స్వార్థపరులు, దుండగులూ దానిని పురస్కరించుకుని ప్రజానీకాన్ని లేని పోని హింసలూ, బాధపెట్టకుండా తాను గట్టిగా ఏర్పాట్లుచేస్తానని గవర్నర్ మీర్జా చెప్పారు.

దేశ, వ్యాప్తంగా ఈవాడు జరుగుతున్న మూక ఉమ్మడి అరెస్టులపట్ల ఆజాద్ పాకిస్థాన్‌పార్టీ తీవ్ర ఆందోళన వెలిబుచ్చింది

ఈ పార్టీ సమావేశకర్తృత్వ కమిటీ వారు తూర్పుపాకిస్థాన్‌లో 92 (ఎ) సెక్షను అమలుపరచడాన్ని విమర్శిస్తూ ఇటువంటి చర్యలవల్ల ప్రజానీకంలో అసంతృప్తి ద్వేషభావం ఏర్పడగలదని అన్నారు

అసలు ఈ రభస అంతటికీ కారణం, వెంటనే ఎన్నికలు జరపడానికి నేటిప్రభుత్వ అధిష్ఠితులు నిరాకరించడమేనని వీరు వ్యక్తపరిచారు

సిక్కు యాత్రికులు

కరాచీ, జూన్ 9: లాహోర్‌లో జూన్ 3 నుంచి 4 వ తేదీవరకూ జరిగే సిక్కు పండుగకు అక్కడి గురుద్వారాలు సందర్శించడానికి బయలుదేరిన సిక్కు యాత్రికులకు ఏకారణం చెప్పకుండా పాక్ ప్రభుత్వం ప్రవేశానుమతి నిరాకరించినదన్న కొన్ని భారతీయ పత్రికావార్తలు నిరాధారమైనవని నేడు పాక్ ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది

ఈ సిక్కుపండుగ జేష్ఠ నెలలో సే ఈద్ పండుగకూడా జరిగిందనీ, తగిన

(4 వ పేజీ చూడుడు)

ఫ్రెంచి ఇండియా భవిష్యత్తుపై చర్చలు

ఢిల్లీకి తిరిగి వచ్చిన ఆర్ కె నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 9: ఇండియా విదేశాంగశాఖ కార్యదర్శి, పారిస్‌లో ఫ్రెంచిఇండియా స్థావరాలనుగూర్చి జరిగిన సమాలోచనలో పాల్గొన్న వారు శ్రీ ఆర్ కె నెహ్రూ నేడు ఢిల్లీకి చేరుకున్నారు

ఈయన జనీవానుంచి బొంబాయి మీదుగా ఢిల్లీకివచ్చారు బొంబాయిలో పత్రికావిలేఖరులతో పారిస్ సమాలోచనలనుగురించి మాట్లాడుతూ అవి విఫలం అయినా, ఒక్క ప్రయోజనమాత్రంకల్గింది అన్నారు.

ఈ సమాలోచనలలో ఈ స్థావరాల విషయంలో మన వైఖరి ఏమిటో మనం స్పష్టంచేశాం ఈ సమస్యను పరిష్కరించుకోవడం విషయంలో మన ఆత్మగౌరవమును, నిజాయితీని నిలబెడుచేశాం అతి ముఖ్యమైన అంశాలనుగురించి ఏకీభావం కుదరకపోవడంవల్ల ఇవి భగ్నం అయినాయి అన్నారు

ఇండియాలో ఫ్రెంచి రాయబారిగా పనిచేస్తున్న కౌంట్ అస్టర్‌లాగ్ ఈ సమాలోచనలనుగురించి, ఇవి నిజమైన సమాలోచనలుకావు అని అన్నమాటలను శ్రీ నెహ్రూ దృష్టికితెచ్చి విలేఖరులు ఈ విషయాన్ని గూర్చి మీ అభిప్రాయంఏమిటని అడిగారు శ్రీ నెహ్రూ తన అభిప్రాయం అందుకు విరుద్ధంఅని, ఆ మాటలు అర్థంలేని మాటలని అన్నారు

తిరిగి త్వరలో ఈ సమాలోచనలు ప్రారంభం కావచ్చువంటున్నారు ఏమిటి? అని అడగ్గా, ఆ విషయంలో తానైనప్పగల్గింది ఏమీలేదని ఆయన సమాధానంఇచ్చారు

పారిస్ సమాలోచనలను గురించి నేను ఇండియా ప్రభుత్వానికి నివేదిస్తాను తక్కినవిషయాల నన్నింటిని వారు తేలుస్తారు అన్నారు.

ఆర్ కె నెహ్రూ పునరాగమనం

న్యూఢిల్లీ, జూన్ 9: ఫ్రెంచిఇండియా మలబార్ సమస్యపై పారిస్‌లో సంప్రతింపులు జరిపిన భారత విదేశాంగశాఖ కార్యదర్శి ఆర్. కె నెహ్రూ ఇవాళ ఢిల్లీకి తిరిగి వచ్చారు

"ఒకేభాషకు చెందిన ప్రజలు రెండు ప్రత్యేక రాష్ట్రాలు కోరడం తగదు"

లోకసభ డిప్యూటీ స్పీకరు అనంతశయనంగారి హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, జూన్ 9 ఒకభాష మాట్లాడే ప్రజలు రెండు ప్రత్యేక రాష్ట్రాలు కోరడం జాతీయదృష్టికి తగదు త్వరలో విశాలాంధ్ర యేర్పాటు చేయాలని కోరాలి ఆంధ్రను ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు విశాలాంధ్రే పరిష్కారమార్గం" అని లోక్‌సభ డిప్యూటీ స్పీకరు శ్రీ ఎం అనంతశయనం అయ్యంగారు తెలంగాణాను ప్రత్యేకరాష్ట్రం చేయాలనే కోరికపై తమ అభిప్రాయం ప్రకటించారు

ఒక్క పెద్దరాష్ట్రానికి ఉన్నంత పలుకుబడి రెండు చిన్నరాష్ట్రాలకు ఉండబోదనిగూడా వారన్నారు

పట్టణకాంగ్రెసు అధ్యర్యాన నిన్న జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ అనంతశయనంగారు పైవిధంగా చెప్పారు.

ఆంధ్రలో ప్రజాస్వామ్య పక్షాలు ఐక్యంకావాలని విజ్ఞప్తిచేస్తూ యిలా అన్నారు,

"ప్రకాశంగారు ముఖ్యమంత్రిపదవి స్వీకరించినప్పుడు, ప్రజాస్వామ్య పక్షాలమధ్య విభేదాలుత్యజించి వారు కృషిచేస్తారని ఆశించాను కాని అందుకు చురుకైన ప్రయత్నాలేమీ జరుగకపోవడం విచారకరం

ప్రజాస్వామ్య పక్షాలన్నీ కాంగ్రెసుతో చేరి, నియంతృత్వ ప్రభుత్వం కోసం ప్రచారం చేసేవారిని కలసికట్టుగా ఎదుర్కొనాలి" అని అయ్యంగారు హెచ్చరించారు

సభకు శ్రీ శ్ర ఆదిశేషులునాయుడుగారు అధ్యక్షత వహించారు

దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తు, అయినదానికీ, కానిదానికీ వేళాపాళా లేకుండా ప్రభుత్వాన్ని విమర్శించడమే కొందరు పనిగా పెట్టుకొనడం విచారకరం" అన్నారు

"మనదేశంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సాధించిన పనులు, రమ్యస్థలకేంపసగూడా అందులో కలిగినప్పటికీ, ఆ రమ్యస్థల అనుయాయులమని చెప్పుకొనేవారు, మన ప్రభుత్వాలు సాధించిన పనులు గర్హించడం అర్థం కాకుండా ఉన్నది

"మన ప్రభుత్వం తాను సాధించగలిగిన మనలనుమాని, గర్విస్తున్నది ప్రభుత్వం చేయరాని పనులేమి చేయలేదు" అని అయ్యంగారన్నారు "హైదరాబాదులోని తెలంగాణాలో పర్యటించాను ఆ సందర్భంలో ప్రజానాయకులను కొందరిని కలుసుకొన్నాను తెలంగాణా ప్రజలలో తమప్రాంతపు భవిష్యత్తుగురించి సందేహం పొడసూపింది ఇందుకు ఆంధ్రలో ప్రస్తుతమున్న అనిశ్చిత రాజకీయ వాతావరణమే కారణం తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా చేయాలనే కోరికగూడ బయలుదేరింది.

తెలుగుభాషా ప్రాంతానికి రెండు రాష్ట్రాలు కావాలని కోరడం వాంఛనీయంకాదు త్వరగా విశాలాంధ్రను యేర్పాటుచేయాలని కోరాలి ఆంధ్రను ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు విశాలాంధ్రే పరిష్కారమార్గం. ఇదివరకు

సమస్త తెలుగుప్రజల మనస్సులో శాంతియేర్పడుతుంది ఒక పెద్ద రాష్ట్రానికంటేంత పలుకుబడి, రెండు చిన్న రాష్ట్రాలకు ఉండను. ఆంధ్ర ప్రభుత్వం, యూనియన్ ప్రభుత్వం ప్రజాభివృద్ధికొరకే పనిచేస్తున్నవనే భావంఆంధ్రప్రజలలో కలిగే విధంగా ప్రభుత్వంవ్యవహరించాలి నిరక్షరాస్యవర్గాల పునర్నిర్మాణ సంఘ సూచనలను విమర్శిస్తూ, నిరక్షరాస్యవర్గాల పటంలో 'తిరుపతి' లేకపోవడం విచారకరమని 'తిరుపతి యాత్రద్వారక పుణ్యక్షేత్రమేగాక, శ్రీ వెంకటేశ్వరవిశ్వవిద్యాలయ స్థాపన అనంతరం ఒక గొప్ప సంస్కృతీ కేంద్రంగా విరాజిల్లుతుందని అయ్యంగారన్నారు నిరక్షరాస్యవర్గ పునర్నిర్మాణసంఘం ఒక పాలి అయినా తిరుపతిలో సమావేశమవాలని, అలా చేసినట్లైతే, తిరుపతి ప్రజలు విన్నవించుకోగలరని, విశాఖపట్నంలో ఒక్కటే సమావేశంజరిపి సంతృప్తిపడనవసరం లేదనీ, వివిధప్రాంతాల ప్రజలందరూ విశాఖపట్నం వెళ్లి నిరక్షరాస్యవర్గాల పునర్నిర్మాణజనలో తమకు కలిగిన సాధక బాధకాలు నిన్నవించుకోవడం సాధ్యమయే పనిగాదని అయ్యంగారన్నారు

అధ్యక్షులు శ్రీ ఆదిశేషులు నాయుడుగారు శ్రీ వెంకటేశ్వర విద్యాలయం విద్యార్థులు యేర్పరిచిన ఆదరాభావరాగాలాపనం చేయబడింది విశదీకరించి, కమ్యూనిస్టు పార్టీ ఎత్తులను విమర్శించారు

అఖిలభారత ప్రజల మధ్య ఐక్యతకు తిరుపతి కేంద్రంగా తయారౌతున్నదని అనేక ప్రాంతాలనుండి ప్రజలు ఏ విధమైన వ్యక్తిగత ద్వేషాలు లేకుండా యిక్కడికి రావడమే యిందుకుదృష్టాంతమనిఆయనఅన్నారు.

శ్రీ కె ఎన్ గురువారెడ్డిగారి వందనాలతో సభ సమాప్తమైనది

"సిద్ధేశ్వరం, నందికొండ ప్రాజెక్టులకు ఏవిధమైన పోటీలేదు"

కేంద్ర ఆర్థికమంత్రి ప్రకటనపై రాష్ట్ర పబ్లిక్ వర్క్సుమంత్రి వ్యాఖ్య

మద్రాసు, జూన్ 10 "నందికొండ ప్రాజెక్టు ప్రతిపాదనలు హైదరాబాదు, ఆంధ్ర ప్రభుత్వాలు పూర్తి ఒప్పందంతో సంయుక్తంగా ప్లానింగ్ కమిషనుకు, కేంద్రానికి పంపించినవి సిద్ధేశ్వరం, నందికొండలకు ఎట్టి పోటీలేదు తుంగభద్ర మెరకకాల్వ ప్రతిపాదనలు గూడా పంపించాము అవి సాంకేతిక ప్రవీణుల సంఘంవారి పరిశీలనలో ఉన్నవి" అని ఆంధ్ర ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఇవాళ ఆంధ్ర పత్రిక ప్రతినిధికి తెలియజేశారు

వారిని మా ప్రతినిధి అడిగిన ప్రశ్నలూ వారిచ్చిన సమాధానాలు ఈదిగువను ప్రకటిస్తున్నాము.

ప్ర - కృష్ణానదిపై ప్రాజెక్టు విడిగాని రాష్ట్రప్రభుత్వ అనుమతితో జరగాలి అని కేంద్ర ఆర్థిక మంత్రి చెబుతున్నారే? నందికొండ ప్రాజెక్టుస్థితి ఏ ఘట్టంలో ఉన్నదో? నందికొండ, సిద్ధేశ్వరము, తుంగభద్ర మెట కాల్వలకు ఏమన్నా పోటీ ఉన్నదా?

జ - పోటీ అని చెప్పారో వారు తెలియదు నందికొండ ప్రాజెక్టు వివరాలన్నిటినీగూర్చి ఆంధ్ర హైదరాబాదు ప్రభుత్వాలు ఒప్పందానికి వచ్చినవి ఈ ప్రాజెక్టుకు రూ 120 కోట్లు అవుతుంది. సిద్ధేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం ఆలోచనలో లేదు దానికోసం మేము ఒక్క ఇంజనీరునుగూడా ఇప్పుడు నియమించలేదు మేము ఇంతవరకు రెండు సమగ్ర నివేదికలు కేంద్రానికి పంపించాము ఒకటి తుంగభద్ర మెట్ట కాల్వ ప్రణాళిక, రెండోది-నందికొండ ప్రాజెక్టు ప్రణాళిక వంశధార ప్రాజెక్టుమీగూర్చి వివరాలుగూడా మూడో నివేదిక పంపించమన్నారు తుంగభద్ర మెట్టకాల్వకు సిద్ధేశ్వరం, నందికొండలకు సంబంధములేదు నందికొండనుగూర్చి ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలకు ఆనకట్టఎత్తు, ఇతర వివరాలన్నిటిలో పూర్తి ఒప్పందం కుదిరినది"

కృష్ణ వంతెన

ప్ర: కృష్ణ తోడ్ రెస్యులేటరు బ్రిడ్జికి కేంద్రంనుంచి అనుమతి వచ్చినదా?

సం: వచ్చినట్లే ఎంచుకో వచ్చు పని చాలా చురుకుగా జరిగిపోతోంది గోతులుత్రవ్వి పని ప్రారంభమైనది

తుంగభద్ర వంతెన

ప్ర: కర్నూలుబద్ద తుంగభద్ర వంతెన ఎంతవరకు వచ్చినది?

స: అదిగూడా కేంద్రప్రభుత్వం ఆమోదం పొందినట్లే ఎంచుకోవచ్చు పూరిలో కట్టడమూ? లేక కొంచెం అవతలగా కట్టడమూ అన్నదే ప్రశ్న కేంద్ర ఉపమంత్రి అలగేశన్‌గారు గూడా వచ్చి చూసివెళ్ళారు

మద్యనిషేధం

ప్ర: మద్యనిషేధాన్నిగూర్చి శాసన

(4 వ పేజీ చూడుడు)

ఆంధ్రహైకోర్టులో ఆర్గురు న్యాయమూర్తులు వుండవచ్చునని శ్రీ సంజీవరెడ్డి సూచన

దేశంలో రోడ్ల అభివృద్ధి ఇతోధిక చర్యలు

—ఇంజనీర్ల ఆమోదం

బెంగుళూరు, జూన్ 9: దేశంలోని రోడ్లు అభివృద్ధికి అయిదేళ్ల కార్యక్రమాన్ని రూపొందించటానికి అవసరమైన అన్ని తర్కములు తీసుకోటానికి ఇవాళ ఇక్కడ రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు ఆమోదించారు

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రాల ఇంజనీర్లు ప్రణాళికల అమలులో ఎదుర్కొనవలసి వస్తున్న కష్టాలను తెలిపారు సీమెంటు, ఉక్కు తృప్తికరంగా సరఫరా కావటంలేదనీ, వీటి రవాణాకు వాగ్గులు కొరతగా ఉన్నవనీ నేర్కొనటం కూడా జరిగింది

4 రాష్ట్రాలు గత 20 కోట్ల రూ కేంద్రం అంత రాష్ట్రీయ రోడ్లకు కేటాయించింది వీటికి సంబంధించిన రోడ్ల ప్లానులు, ఎస్టిమేటు వీలైనంత త్వరలో అందజేయటానికి చీఫ్ ఇంజనీర్లు అంగీకరించారు రోడ్ల అభివృద్ధికి ఆయా రాష్ట్రాలకు కేటాయించబడి ఇంకా మిగిలిన మొత్తాలు వినియోగానికి కూడా శీఘ్రపడ హింపబటానికి నిశ్చయించుకున్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే రోడ్లకు ఉన్నత సాంకేతిక సిబ్బంది నియామకం, రాష్ట్రాలలో కేంద్ర ఇంజనీరింగు సామరస్య సంస్థలను యేర్పరచటం, రోడ్లనిర్మాణాల పొరపాటించం రెండవ పంచవర్ష ప్రణాళిక జాతీయ రహదార్ల వివరాలు, విధానాలను చర్చించటం ఈసమావేశంలో జరిగింది

అయిదేళ్ల జాతీయ రహదార్ల అభివృద్ధి ప్రణాళికకు 54 కోట్ల రూ. ఖర్చు అవుతుందని అంచనావేయబడింది. ఈ వ్యవధిలో 27 కోట్ల రూ ఖర్చు పెట్టవలసి ఉన్నది ఈ వ్యవధిలో పెద్ద రోడ్లను కలపటానికి 640 మైళ్లు రోడ్లు వేయటం, 40 పెద్ద వంతెనలు, చాలా చిన్న వంతెనలు కట్టటం, వేయబడి ఉన్న 2500 మైళ్ళ రోడ్లను అభివృద్ధి చేయటం జరగాలి.

భూదానోద్యమంలో వచ్చిన 16 వేల ఎకరాల ఊసరక్షేత్రాలు

—పరటాకు హైద్రాబాద్ ప్రభుత్వ సుముఖత

సికింద్రాబాదు, జూన్ 9 సాగుకు లాయకీగాని దాదాపు 16 వేల ఎకరాలను హైద్రాబాదు భూదానయజ్ఞ సమితికి ఇవ్వబడిందని తెలుస్తోంది ఏకాం ఇచ్చిన 8 వేల ఎకరాలు కూడా ఇందులో ఉన్నాయి

ఈ భూమి వచ్చికలయళ్ళుగా తప్ప వ్యవసాయానికి ఉపయోగపడనందున, ఈ భూమిని తీసుకుని లాయకీ అయిన భూమిని ఇమ్మని సమితి ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

సమితి ప్రతిపాదనను ఆమోదించటానికి ప్రభుత్వం సుముఖంగా ఉన్నదనీ, తగిన స్థలాల నిర్ణయాన్ని చేస్తోందనీ భావించబడుతోంది

ఈ సందర్భంలో హైద్రాబాదులో ఈనెల 18 వ తేదీన ఆటవీశాఖ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేయబడింది శ్రీ శేషరావుగారిని కూడా ఆహ్వానించారు ఈ సమావేశంలో భూముల పరటాకు సంబంధించిన వివరాలు తయారు చేయబడుతాయని తెలుస్తున్నది

"డచ్చి-ఇండోనీషియా యూనియన్ రద్దుకావాలి"

హాలెండుకు జకర్తా ప్రభుత్వతాఖీదు

జకార్తా, జూన్ 9 డచ్చి-ఇండోనీసియా యూనియన్‌ను రద్దు చేయవలసిందని పశ్చిమ న్యూగినీ ప్రాంతాన్ని ఇండోనీసియా పరంచేయవలసిందని కోరుతూ ఇండోనీషియా ప్రభుత్వం డచ్చి ప్రభుత్వానికి ఒకఉత్తరాన్ని అందజేసింది.

ఈ రెండుదేశాలమధ్య సంబంధబాంధవ్యాలు కూసుపడవని గూడా ఈ ఉత్తరంలో ఇండోనీషియా ప్రభుత్వం డచ్చిప్రభుత్వాన్ని హెచ్చరించిన్నట్లు మర్డెన్ ఆసేవత్రిక ప్రాస్తున్నది.

డచ్చి-ఇండోనీషియా యూనియన్‌ను రద్దుచేయడాన్ని గురించి త్వరలోనే సమావేశవలసిన ప్రారంభించాలని గూడా ఇండోనీషియా వాంఛిస్తున్నది. ఆ సమావేశవలసిమిత్రం విదేశాంగమంత్రి డాక్టర్ యూనాల్ రెండో వారంలో హాలండుకు బయల్దేరి పోతున్నారు.

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ జ్యేష్ఠ శు॥ దశమి
1954 సం॥ జూన్ 11 శుక్రవారం
శు॥ దశమి 8-8 చిత్ర రా 4 44నిర్యాణం
10-46 ల 12 84 కు
శు॥ ఏకాదశి జూన్ 12 శనివారం
శు॥ ఏకాదశి 10-25 స్వాతి పూర్తి నిర్యాణం
10-59 ల 12-15 కు

ఆంధ్రపత్రిక

ఒకరు చేయని మొనరించిన పనికన
యు ప్రియము తన మనంబున కగు దా
వారులకు నవిసేయుటకిని పరాయణము
పరమధర్మపథములెల్లన్ (మహాభారతము)

శ్రీ జయ సం॥ జ్యేష్ఠ శు॥ దశమి
శుక్రవారం

జెనీవా సంప్రతింపులు

ఇండో-చైనాలో యుద్ధ విరమణను పర్యవేక్షణ చేయడానికి ఏర్పడే తటస్థరాజ్యాల కమిషన్‌లో ఏ దేశాలకు స్థానం వుండాలన్న విషయంపై ఏర్పడిన విభేదాలు అంతి సులభంగా పరిష్కారమయ్యేటట్లు కన్పించవు బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్ ప్రతిపాదించిన రాజీ పరిష్కారాన్ని ఫ్రెంచి విదేశాంగమంత్రి ఆమోదించినా, కమ్యూనిస్టు ప్రతినిధులు తిరస్కరించినందున జెనీవా సంప్రతింపులలో ప్రతిష్టంభన ఏర్పడింది యుద్ధవిరమణ పర్యవేక్షణ కమిషన్‌లో కమ్యూనిస్టు దేశాలకూ సభ్యత్వం వుండాలని రష్యా, చైనా విదేశాంగ మంత్రులు పట్టుబడుతున్నారు చైనా ప్రతినిధి కొరియాలో పనిచేసిన తటస్థ సంఘమే ఇండో-చైనాలోనూ పని చేయవచ్చునని సూచించారు పోలెండ్, చెకస్లొవేకియా, పాకిస్తాన్ భారత దేశములకు యుద్ధ పర్యవేక్షణ సంఘంలో స్థానం వుండాలని చాన్ ఎన్‌లై బుధవారమునాటి సమావేశంలో ప్రకటించారు ఈ ప్రతిపాదనను ఫ్రాన్సు ఆమోదింపక పోవచ్చును మెజారిటీ వోటు ప్రకారం యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘం నిర్ణయాలు జరగాలని పట్టుబట్టిన ఫ్రాన్సు చైనా ప్రతిపాదనను ఏ పరిస్థితులలోనూ అంగీకరించదు

బ్రిటిషు విదేశాంగమంత్రి ప్రతిపాదించిన రాజీ పథకం నిరపాయకరమైనదని ప్రస్తుత పరిస్థితులలో అదొక్కటే ఆచరణ సాధ్యమైనదని కమ్యూనిస్టు ప్రతినిధులైనా అంగీకరించక తప్పదు, కొలంబో సమావేశంలో పాల్గొన్న అయిదు ఆసియా రాజ్యాలు తటస్థరాజ్యాలేనని, ఇందు ఏ దేశానికి ఇండో-చైనాలో రాజకీయ ప్రయోజనాలను సాధించాలనే కాంక్ష లేదని కూడా వీరు అంగీకరింపవలసి యుండును పాకిస్తాన్, సింహళ ప్రభుత్వాల రాజకీయ విధానాలు కమ్యూనిస్టు వ్యతిరేకమైనవే అయినప్పటికీ ఈ రెండు దేశాలూ చైనాతో సన్నిహిత వ్యాపార సంబంధాలను కల్గి, స్వతంత్ర విధానాలనే అనుసరించుచున్నవి ఇక ఇండోనీషియా, బర్మా, భారత దేశాలు ప్రాక్-పశ్చిమ తగాదాలలో పూర్తిగా తటస్థంగా వున్న రాజ్యాలు కనుక ఈ అయిదు రాజ్యాలతో ఏర్పడే యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘం పక్షపాతంతో వ్యవహరించునని అటు ఫ్రాన్సుగాని ఇటు రష్యా, చైనాలుగాని భయపడి నవసరం లేదు

అసలు యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘానికి గల బాధ్యతలు గురుతరమైనవే గాని, హక్కులు, అధికారాలు మాత్రం చాలా పరిమితమైనవి యుద్ధ విరమణ ఒడంబడికను ఇరువర్గాలు సక్రమంగా అమలు జరుపుచున్నవా లేదా అన్న ముఖ్య విషయాన్ని విచారించుచూ, ఏ పక్షం ఒడంబడికకు విరుద్ధంగా ప్రవర్తించిందో గమనించడమే ఈ కమిషన్ ప్రధాన బాధ్యత ఒడంబడికను కుదుర్చుకొని యుద్ధ విరమణ పేరిట, తిరిగి అనుకూల సమయంలో యుద్ధాన్ని ప్రారంభించడానికి సైనిక సమీకరణచేయ సంకల్పించిన పక్షమే యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘ సభ్యత్వం విషయం పట్టుదల చూపవలసి వుంటుంది ఇరువర్గాలూ మనస్ఫూర్తిగా యుద్ధ విరమణ ఒడంబడికను అమలు జరిపి ఇండో-చైనా సమస్యను రాజకీయ సమావేశం ద్వారానే పరిష్కరించుకోవాలని కోరే పక్షంలో ఈ పర్యవేక్షణ సంఘానికి పనే లేకపోవచ్చును

ఇండో-చైనాలో యుద్ధాన్ని విరమించాలని ఫ్రాన్సు, కమ్యూనిస్టు దేశాలు నిశ్చయించుకుంటే, పర్యవేక్షణ సంఘ సభ్యత్వంగురించి ఏర్పడిన విభేదాలను సులభంగా పరిష్కరించుకోవచ్చును

జెనీవా సంప్రతింపులు విఫలమైతే యుద్ధం తీవ్రతరం కావడం తథ్యమని, అమెరికా ప్రత్యక్షంగా యుద్ధంలో జోక్యం కల్గించుకో వచ్చునని కమ్యూనిస్టుల ప్రకటనలు సూచిస్తున్నవి ఇందువల్ల ఏ పక్షానికీ ప్రయోజనం వుండదు కమ్యూనిస్టు ప్రతినిధులు జెనీవా సభను భగ్నం చేయాలని ప్రయత్నించుట లేదు పశ్చిమ రాజ్యాలు కూడా రాజీని సాధించుటకు తీవ్రంగా కృషి చేస్తున్నవి, కనుకనే అభరుతుణంలో చైనా పర్యవేక్షణ కమిషన్ నిర్వాణంపై సమాధానం కుదరగలదనే ఆశ కన్పిస్తున్నది

సూయజ్ సమస్యపై కొత్త సూచనలు
ఢిల్లీ వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 9: సూయజ్ తగాదా పరిష్కారంనిమిత్తం ఇండియా ఏలో సూచనలు చేసినట్లు ప్రకటితమైన వార్తలను గూర్చి ఢిల్లీలోను, లండన్‌లోను గూడా నేడు వ్యాఖ్యానాలు బయల్వెడ్డాయి ఈ ప్రతిపాదనలనుగురించి తమకు ఏమీ తెలియదని, అయితే శ్రీకృష్ణమీనన్ జనీవాలో ఈడెన్‌తోను, పిల్లీలో లాయడ్‌తోను యీ వ్యవహారాలను గూర్చి చర్చించి ఉండవచ్చునని యీ 2 దేశాల విదేశాంగ శాఖలవారు అంటున్నారు

ఢిల్లీ, అధికారవర్గాలవారు శ్రీ మీనన్ జనీవాలో ఈడెన్‌ను కలుసుకున్న సందర్భంలో యీ సూయజ్ వ్యవహారాలను గూర్చి మాట్లాడివా మాట్లాడివుండవచ్చునని, అట్లు మాట్లాడలేదని అనడానికి సాక్ష్యం కన్పించదని అంటున్నారు

లండన్‌లో బ్రిటిష్ విదేశాంగ శాఖవారు ఇండియా ప్రభుత్వం దగ్గరనుంచి తమకు అట్టి ప్రతిపాదనలు యేమీ అంది ఉంపలేదని అంటున్నారు అయితే జనీవాలో ఈడెన్, లాయడ్‌లను శ్రీ మీనన్ కలుసుకున్నట్లు అంగీకరిస్తూ, ఆసందర్భంలో యిట్టి సమాలో చనలు జరిగితే జరిగివుండవచ్చునంటున్నారు

శ్రీ దేశముఖ్‌తో పెంజీవరెడ్డిగారి గోష్ఠి

మద్రాసు, జూన్ 10: ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఇవాళ ముఖ్యమ్నాము 8½ గంటలకు దేశముఖ్ దంపతులను 'ద్వారకా' లో మూడు గంటలాడారు

శ్రీ సంజీవరెడ్డిగారు సాయంత్రం 4½ గంటలనుంచి ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు దేవులపల్లి గోపాలరెడ్డిగారితో దాదాపు గంట సేపు తమ ప్రతిపాదనలు జరిపారు.

ఇండో చైనాలో యుద్ధ వ్యూహం

రచన: డైవిన్ట్

ఇండోచైనాలో గత 7 సంవత్సరాలుగా జరుగుతున్న యుద్ధం ఇంచుమించుగా ఒక "టైం టేబుల్" ను అనుసరిస్తున్నట్లు కనిపిస్తుంది దీనికి కారణం అక్కడి శీతోష్ణస్థితి ప్రతి సంవత్సరం ఈ కాలంలో యుద్ధి కార్యకలాపాలలో స్తబ్దత ఏర్పడటం గాని, అసలు తాత్కాలికంగా యుద్ధమును విరమించటంగాని, ఇన్ని సంవత్సరాలలోనుజరుగుతున్నది ప్రస్తుతం ఇండోచైనాలో వర్షాకాలం ఆరంభం కానున్నది ఇప్పుడే వరిపంటపండించవలసి యున్నది ఇండోచైనాలో మిగిలినవారి మాదిరిగానే వీట్ మినులు కూడ పంటను రక్షించుకోవటానికి తాత్రియపడుతారు వారికిఅర్థికంగా ముఖ్యంగా తోడ్పడేది ఇదే పొలాల్లోని పంటను, కొండలలోని తమనివాసాలకు వారు ప్రతిసంవత్సరము తీసుకొనిపోగలుగుతున్నారు ఈ పంటను చేరవేసే ఈ కాలంలో యుద్ధ కార్యకలాపాలు దాదాపు నిలిపివేయబడుతున్నాయనే చెప్పవచ్చును ఇన్ని సంవత్సరాలలోను వీట్మినులు ఈ పైకార్యక్రమాన్నే అనుసరిస్తున్నారు ఈ సంవత్సరంకూడ వారు ఇదే పద్ధతిని అనుసరించనున్నారా? యుద్ధ కార్యకలాపాలను, కనీసం తాత్కాలికంగా చైనా విరమించి, లోగడ మాదిరిగానే పంట కార్యక్రమానికిపోతారా? వారు అవిధంగా చేస్తే, ఇండోచైనాలో యుద్ధచర్యలు బాయిదాపడతాయి అన్నయానీయా అంతటిలోను, పెద్ద పెద్ద సమస్యలు కొన్ని నెలలవరకు వాయిదా వేయబడవచ్చును ఇండోచైనాలో యుద్ధ విరమణను సాధించటానికి యుద్ధ కార్యకలాపాలను, కనీసం తాత్కాలికంగా చైనా విరమించి, లోగడ మాదిరిగానే పంట కార్యక్రమానికిపోతారా? వారు అవిధంగా చేస్తే, ఇండోచైనాలో యుద్ధచర్యలు బాయిదాపడతాయి అన్నయానీయా అంతటిలోను, పెద్ద పెద్ద సమస్యలు కొన్ని నెలలవరకు వాయిదా వేయబడవచ్చును ఇండోచైనాలో యుద్ధ విరమణను సాధించటానికి కొత్త పద్ధతి ఏర్పడటం గాని, అసలు తాత్కాలికంగా యుద్ధమును విరమించటంగాని, ఇన్ని సంవత్సరాలలోనుజరుగుతున్నది ప్రస్తుతం ఇండోచైనాలో వర్షాకాలం ఆరంభం కానున్నది ఇప్పుడే వరిపంటపండించవలసి యున్నది ఇండోచైనాలో మిగిలినవారి మాదిరిగానే వీట్ మినులు కూడ పంటను రక్షించుకోవటానికి తాత్రియపడుతారు వారికిఅర్థికంగా ముఖ్యంగా తోడ్పడేది ఇదే పొలాల్లోని పంటను, కొండలలోని తమనివాసాలకు వారు ప్రతిసంవత్సరము తీసుకొనిపోగలుగుతున్నారు ఈ పంటను చేరవేసే ఈ కాలంలో యుద్ధ కార్యకలాపాలు దాదాపు నిలిపివేయబడుతున్నాయనే చెప్పవచ్చును ఇన్ని సంవత్సరాలలోను వీట్మినులు ఈ పైకార్యక్రమాన్నే అనుసరిస్తున్నారు ఈ సంవత్సరంకూడ వారు ఇదే పద్ధతిని అనుసరించనున్నారా?



భారత ప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారలకు 6 వ తేదీన కర్నూలు మునిసిపల్ హైస్కూలులో కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ పౌర సన్మానం జరిపినప్పటి ఛాయాచిత్రం

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారు 6 వ తేదీన కర్నూలులో మహిళాక్లబ్‌ను ధర్శించి నప్పటి దృశ్యం.

'ఫజ్లుల్‌హక్ బర్తరఫ్ విద్యో షాన్ని రేకెత్తిస్తుంది'

ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ హెచ్చరిక

లాహోర్, జూన్ 9: పశుబలం ఎన్ని డా నరు వ్యాలు పరిష్కరించలేదు సైగా ప్రజలలో అసహ్యాం రేకెత్తిస్తుంది ఇప్పుడు ఫజ్లుల్ హక్ ప్రభుత్వాన్ని రద్దుచేయడం, తూర్పు పాకిస్థాన్‌లో 92 (ఎ) చట్టం అమలు జరపటం గర్హనీయమైనవి" అని రెడ్ షర్ట్సు పార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఇవాళ పాక్ ప్రభుత్వాన్ని విమర్శించారు

పేలిన తగాయిదాలా ఉంటే, వాటిని, సోదర భావంతో సామ్యదిగా పరిష్కరించుకోవాలి గాని, ఇలాటి చర్యలు తీసుకోడం మంచిది కాదని ఆయన అన్నారు

గఫార్ ఖాన్ నిన్నటి కరాచీలో కాలు పెట్టి రాజధానికి వచ్చారు తిరిగి పారం రోజులలో కరాచీకి వెళ్లిపోతారు

నాటక ప్రదర్శనల ఉత్సవాలు

సంగీత నాటక అకాడెమీ నిర్ణయం

బొంబై, జూన్ 9 ఈ సంవత్సరాం తాన ఢిల్లీలో జాతీయనాటక ప్రదర్శనోత్సవాలు జరపడానికి సంగీతనాటక అకాడెమీవారు నిర్ణయించారు

నేడుతీసివేయబోయే బొంబాయి ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది

ఢిల్లీలో జరిగే ఈ నాటక ప్రదర్శనోత్సవాలలో వివిధ ప్రాంతాలవారిచే 12 నాటకాలు ప్రదర్శింపజేయాలని సంగీతనాటక అకాడెమీవారు సూచించారని ఇందులో పేర్కొనబడింది

ఈ నాటకాలు మూడు తరగతులుగా విభజించబడుతవి

1 జానపదీయనాటకాలు 2 సాంప్రదాయక నాటకాలు 3 ఆధునిక నాటకాలు

ఈ ఏర్పాట్లను చూసే నిమిత్తం ఢిల్లీ నాట్యసంఘంవారు ఒక ప్రత్యేకకమిటీ నెలకొల్పారు కళాపారశాఖమంత్రి జాతీయ పి. వి. కేస్కర్ దీనికి అధ్యక్షులు సమాచారశాఖ కార్యదర్శి ఎం లాల్ ఈ కమిటీ కార్యవర్గానికి అధ్యక్షుడు

వేరుశనగ నూనె ఎగుమతికి అనుమతి

హైద్రాబాద్ వ్యాపార సంస్థల అభ్యర్థన

హైద్రాబాదు, జూన్ 9 వేరుశెనగనూనె ధర బాగా తగ్గిపోవటంవల్ల వెస్టెంటనే వేరుశెనగ నూనె ఎగుమతికి అనుమతించాలని హైద్రాబాద్ స్టేట్ నూనెల విత్తనాల ఎగుమతి కంపెనీ, రాష్ట్ర నూనెమిల్లుల యజమానుల సంఘంవారు కేంద్ర వాణిజ్య మంత్రిని కోరారు

ఈ రెండు సంస్థలవారు ఇవాళ ఒక సంయుక్త లేఖద్వారా ఇటీవల ఆమోదంనూనె ఎగుమతికోటా దాదాపు పూర్తి కావచ్చినదనీ, కొత్తకోటాలు ఇవ్వటంగానీ, స్వేచ్ఛ ఎగుమతి అవకాశాన్నిగానీ కలుగజేయ్యమనీ కోరారు అలా జరగని పక్షంలో ఈ రెండురకాల నూనె పరిశ్రమలో క్లిష్ట పరిస్థితి ఏర్పడి, ఈనూనె మంటలు తగ్గే ప్రమాదం ఏర్పడగలదని పేర్కొనటం జరిగింది

రఫీ కిద్వాయ్

సైనికాల్, జూన్, 9 కేంద్రఆహార శాఖ మంత్రి రఫీఆహమద్ కిద్వాయి ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుకమిటీ కార్యవర్గానికి నామినేట్ చేయబడతారని ఇవాళ ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సభ్యుడొకరు చెప్పారు

హరిహరశాస్త్రి శాస్త్రిగారు దివంగతులయిన సందర్భాన ఏర్పడిన ఖాళీకి కిద్వాయిగార్ని నామినేట్ చేయడానికి రాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తలు అల్లురాయ్ శాస్త్రి నిర్ణయించారట

కాంగ్రెసు వర్గాలలో ఈయన ఏకగ్రీవత్వం సాధించగలరనే ఉద్దేశ్యంతో ఈనిర్ణయం జరిగింది

బొంబై నూనె పరిశుద్ధి కర్మాగారం

—జులైలో పని ప్రారంభం

బొంబై, జూన్ 9 బొంబైనమీపాన వున్న ట్రాంబేలో 17½ కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూనెశుద్ధి కర్మాగారంలో జులైనెలఉత్తరార్థంలో పని ప్రారంభ మవుతుంది

స్టాండర్డువాక్యూం నూనెశుద్ధికంపెనీ నూనేజింగ్ డైరెక్టరు విలియం ఎ విలియమ్స్ విలేఖరుల గోష్ఠిలో నేడీ విషయం ప్రకటించారు

అయితే ఈకర్మాగారానికి లాంఛన ప్రాయంగా ఈ నవంబరులో ప్రారంభోత్సవం జరుగుతుందని ఆయన అన్నారు

ఈ జూన్ 30 వ తేదీనే మొట్టమొదటి బాయిలర్ వెలిగించబడుతుంది జులై మొదటివారం నాటికి అవసరమైన క్రూడ్ ఆయిల్ బొంబై చేరుతుంది మూడోవారంలో పనులు ప్రారంభమవుతవి

ఇక్కడ అవసరమయే నూనె చాలా మటుకు పెర్షియన్ సింధుశాఖనుంచి దిగుమతి చేసుకుంటామని విలియమ్స్ అన్నారు

ఈ కర్మాగారంలో సాలీనా తయారయేనూనెలలోగాసొలిన్ 90 మిలియన్ ఇంపీరియల్ గాలన్‌లకిరసనూనె 40 మిలియన్ గాలనులు డీజెల్ నూనె 50 మిలియన్ గాలనులు పరిశ్రమలలో వంటచెరకుగా వాడే నూనె 58 మిలియన్ గాలనులు బంకర్ నూనెలు 49 మిలియన్ గాలనులు ఉంటాయి

అంటే ఇండియాకు అవసరమయే నూనెలలో 30 పెర్సంటు ఈ కర్మాగారం సరఫరా చేయగలదు.

ఇండియాలో విదేశీయుల పెట్టుబడి ఇంతకటి ప్రమాణాలను పెందరాళం లోనూ అందుకోలేదు

స్కూలు ఫైనల్ పరీక్షా ఫలితాలు

విద్యామంత్రి ఆశాభంగం

గుంటూరు, జూన్ 9: రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావుగారు ఆంధ్రపత్రిక విలేఖరితో మాట్లాడుతూ స్కూల్ ఫైనల్ పరీక్షాఫలితాలుపట్ల తమ ఆశాభంగం ప్రకటించారు ఆ పరీక్షల సందర్భంలో జరిగిన అవినీతి దుర్నడతలకు కూడ తమ విచారం ప్రకటించారు విద్యార్థులను కాలేజీలలో చేర్చుకోటం విషయంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు ఉదారంగా వుంటారని కూడ మంత్రిగారు తెలియజేశారు

శ్రీ గొట్టుముక్కల సూర్యనారాయణ రావు నిర్వహింపబడుతున్న పరీక్షా గ్రహం విషయం ప్రసంగిస్తూ మద్యపాన నిషేధచట్టం త్రాగుబోతులను త్రాగి తందనాలాడకుండా అరికట్టడానికి ఏర్పరచబడిందని ఎవరన్నా అది తప్పు అని తలిస్తే పరీక్షాగ్రహం చేయవచ్చునని దాని ఫలితాలు పరిశీలించి చూడంతట అవే రూపందాలు స్తాయనీ అన్నారు

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావుగారు యీ ఉదయం యిర్చుటికి వచ్చారు జిల్లాకలెక్టరు శ్రీ రామేశన్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ సుబ్బయ్య, డిప్యూటీపోలీసు సూపరింటెండెంటు శ్రీ నాయుడుగారలు వారికి స్వాగత మిచ్చారు

శ్రీ కాలిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ కాశయ్య శాదరిగారలు కూడ మంత్రిగారిని కలుసుకున్నారు

శ్రీ కాలిలాల గోపాలకృష్ణయ్య గారు మంత్రిగారితో మాట్లాడుతూ హైస్కూల్ పరిస్థితులు చర్చించినట్లు మంత్రిగారు విద్యాశాఖ డైరక్టరుగారి ద్వారా ఆ సమస్య పరిష్కారం చేస్తానని వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది ఈ సందర్భంలో యీ హైస్కూల్ పరీక్షాఫల నిర్వహణకై పురప్రముఖులు కొంద రుద్యోగులుకల ఒక కమిటీ నియమింపబడవచ్చునని తెలుస్తున్నది

మంత్రిగారు శ్రీ అగ్గి బి బి యస్ ప్రసాద్ గారి యింట్లో వివాహమునకు హాజరయ్యారు

మద్రాసు, జూన్ 10 ఆంధ్రరాష్ట్ర హిందూ మతాదాయాల కమిషనరు రెడ్డివారి వెంకటరెడ్డిగారు నిన్న నెల్లూరుజిల్లా పర్యటనముంచి మద్రాసు తిరిగి వచ్చారు.

గుంటూరు వైద్య కళాశాలలో జులై 6 న 3 వ ఏడాది కోర్సు

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

జరుపుతారని ఆరోగ్యమంత్రి ప్రకటన

గుంటూరు, జూన్ 10 ఇక్కడి ప్రభుత్వ వైద్యకళాశాలలో 8 వ సం॥ కోర్సును జులై 6 తే ముఖ్య మంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు ప్రారంభోత్సవం చేస్తారని, రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి పంజీవయ్యగారు మా విలేఖరితో చెప్పారు

పాథాలజీ ప్రొఫెసరుగా డా॥ జగన్నాథరెడ్డిగారు అప్పటికే ఛార్జి పుచ్చుకొన్నారు బాక్టీరియాలజీ ప్రొఫెసరుగా డా॥ పండాలే నియమింపబడవచ్చునని తెలుస్తున్నది

ఆర్థికమంత్రి శ్రీ టి విశ్వనాథం గారు, ఆరోగ్యమంత్రి శ్రీ డి పంజీవయ్యగారు యీ ఉదయం కర్నూలు నుండి యిక్కడికివచ్చి హైకోర్టు, వైద్యకళాశాల భవనాలు తనిఖీ చేశారు మా విలేఖరి శ్రీ పంజీవయ్యగారిని కలుసుకొని జిలాలో వైద్యకళాశాల గురించి అడుగగా ఆ విషయం ప్రభుత్వాలోచనలో వున్నదని చెప్పారు మెడికల్ అసిస్టెంట్లను గ్రామాల్లో నియమించే విషయంగురించి అడుగగా, వైద్యంలో లైసెన్సులు గలవారు ఆ స్కీముపట తీవ్రప్రతికూల్యం తెలుపుతున్నారని యీ విషయం యింకా పరిశీలనలో ఉన్నదని మంత్రిగారు చెప్పారు

కృష్ణా సీమెంటుకంపెనీ కార్మిక సమ్మె

కృష్ణా సీమెంటుకంపెనీ కార్మికుల తరఫున కె ఎల్ నరసింహారావు (ఎం పి) గారు, ఎస్ ఎ బి ఎల్ నరసింహారావు (ఎం పి) గారు, వావిలాల గోపాలకృష్ణయ్య, ఎం ఎల్ ఎ పతి మూర్తిగారలు, మంత్రిసంజీవయ్య గారివద్దకు రాయబారంవెళ్ళారు 1949 కంట్రాక్టరు తగ్గించిన కార్మికులను తిరిగి పనిలో చేర్చుకొనే విషయమై మంత్రిగారికి వీరికి చర్చ జరిగింది కంట్రాక్టర్లు కార్మికులను తిరిగి పనిలోకి చేర్చుకొనేట్లు జేయగలిగితే, ఈ సమస్యను గురించి వివరముగా ఆలోచిస్తానని మంత్రిగారు వాగ్దానం చేశారు

హైకోర్టు భవనాల తనిఖీ

మంత్రులు విశ్వనాథం, సంజీవయ్య గారలు, స్పెషల్ ఆఫీసరు బి. సత్యనారాయణరావు, సూపరింటెండింగ్ ఇంజనీరు సేతు మాధవరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి శివరామకృష్ణారావు సబ్ డివిజనల్ ఆఫీసరు ఎస్ వి ఎల్ నరసింహం (ఎం పి) వావిలాల గోపాలకృష్ణయ్య ఎం ఎల్ ఎ జి వి పున్నయ్యశాస్త్రి, న్యాయవాదులు డి హనుమంతిరావు, పి ఎస్ టి శాయి, జి వి రాఘవయ్యగారలతో కలసి, హైకోర్టు భవనాలను తనిఖీ చేయడానికి వెళ్లారు అక్కడ దాదాపు పూర్తికావస్తున్న వివిధములైన యేర్పాట్లను గురించి మంత్రులకు వెరిగించారు

హైకోర్టుకు ఎదురుగా రైల్వేలైనుపై లెవల్ క్రాసింగు చాలా అవసరమన్న సంగతి, న్యాయవాదులు మంత్రులకు వర్చచెప్పారు న్యాయవాదులు సంఘానికి వసతి కల్పించాలని, ట్రైనింగు స్కూలును, ఫైర్ సర్వీసుస్టేషన్ వగైరాలను యితర శోట్లకు మార్చాలని గూడా న్యాయవాదులు చెప్పారు ప్రత్యామ్నాయ వసతి దొరికితే యీయే కార్యాట్లు చేస్తామని మంత్రులు వాగ్దానంచేశారు

జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆఫీసును మళ్లీ చోటికి మార్చటం విషయం చెబుతూ ప్రభుత్వం కొత్త భవనం కట్టడానికి సిద్ధమైతేతప్ప యిది అంత తేలికగా సాధ్యమయ్యే పనిగా దని మంత్రులు అన్నారు.

కొత్త హైకోర్టుభవనం తూర్పు పడమర పార్శ్వాలపైన, రెండోఅంతస్తు చేయాలని, ఎల్ ఆకారంలో ఉన్న భవనం రెండుపార్శ్వాలమధ్య యింకో భవనంకట్టే అవసరంలేదని న్యాయవాదులు చెప్పారు

ఈ విషయం, ప్రధాన న్యాయమూర్తి కె సుబ్బారావుగారితో సమాలోచించి నిర్ణయించ వచ్చునని విశ్వనాథం గారన్నారు కోర్టుకు వచ్చే పార్టీలకార్యం కోసం హైకోర్టు దిగువ అంతస్తు వరండాలో కొన్ని బెంచీలు వేయించాలని, విశ్వనాథంగారు సూచించారు

హైకోర్టు యేర్పాట్లు స్పెషల్ ఆఫీసరు శ్రీ బి సత్యనారాయణరావుగారు హైకోర్టు నూతన భవనం ముందు భాగాన 'టవర్ క్లాక్' యేర్పాటు చేయాలని అలా చేస్తే, భవనం చాలా అందగా ఉంటుందని సూచించారు ఈ సూచన పరిశీస్తానని మంత్రిగారు చెప్పారు

రైలుమార్గంపై లెవల్ క్రాసింగు విషయం కేంద్రప్రభుత్వానికి వ్రాస్తానని విశ్వనాథంగారు చెప్పారు

ప్రధాన న్యాయమూర్తి బంగళా గూడా, న్యాయశాఖ మంత్రిగారు కెప్పారు

సూపరింటెండింగ్ ఇంజనీరు నరసింహారావు జడ్జీల క్వార్టర్లకు యిదివరకు మంజూరుచేసిన 8 బేలు గాక యింకా కొంత మంజూరుచేయించాలని కోరారు

క్వార్టర్ అలాట్ కమిటీ

తనుమాత్రంగా నిర్ణయించబడాలని బ్లాక్‌మార్కెటింగు ఏమాత్రం సహించ కూడదని విశ్వనాథంగారన్నారు

గుంటూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ టి వెంకట్రావుగారు మంత్రి గారి నికలుసుకొని గుంటూరు నీటి సరఫరా స్కీముగురించి, యింకొంత డబ్బు మంజూరుచేయవలసిన అవసరం గురించి చర్చించారు మున్సిపల్ వ్యవహారాలు గూడా యీ చర్చల్లో ప్రసక్తికి వచ్చాయి

సంఘసంక్షేమ వికాస కేంద్రాలు

స్త్రీలు హెచ్చుగా పాల్గొనాలని శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 10 ఆగస్టు 15వ తేదీన భారతదేశమంతటా ప్రారంభించబోయే సంఘక్షేమవికాసకేంద్రాలలో 17 కేంద్రాలు మద్రాసులో ప్రారంభంగాగలవని, స్త్రీలు బాగా సంఘసేవలో ముందంజ వయ్యాలనీ, ప్లానింగు కమిషనరు సభ్యురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ నిన్న సాయంత్రము మాంటుబోర్డులో సంఘసేవకుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు

శ్రీ వి భావ్యంఅయ్యంగారుసభకు అధ్యక్షతవహించారు

శ్రీమతి దుర్గాబాయి ఇల్లా చెప్పారు "ప్రతికేంద్రంలో 20 గ్రామాలు ఉంటాయి 60 లక్షలమంది ప్రజకిది తోడ్పడుతుంది ఒక్కొక్క కేంద్రానికి రు 50 వేలు అవుతుంది అందురు 25 వేలు కేంద్రబోరు గ్రాంటుగా ఇస్తోంది జులై 8 వ కేంద్రబోర్డు సమావేశమై ఈ కార్యక్రమాలను నిర్ణయిస్తుంది ప్రశ్నావళి ఒకటి పంచిపెట్టబడుతుంది ఆగస్టు 15 లోపల సమాహారం తాజరిగి కార్యక్రమం ఆనాటినుంచి ప్రారంభమవుతుంది కేంద్రబోర్డు ప్రయోజనమైన కృషిని చేస్తోంది 10,000 పంచల్లో 1,216 పంచల్లనుంచి విరాళాలకు దరఖాస్తులను అందుకుంది 762 పంచలకు రు. 24,21,800 లు గ్రాంటులు ఇవ్వబడినవి 27 రాష్ట్రాలు 25 ఈ విరాళాలు పంచుకున్నవి

మద్రాసు రాష్ట్రంలో 82 పంచు సేవా సమాజాలు ఉన్నవి వాటికి మే 17 వరకు రూ 2,78,800 లు ఇవ్వబడినవి ఆంధ్రరాష్ట్రంలో 62 పంచలు ఉన్నవి వాటికి రూ. 2,18,000 మంజూరైనవి ఈ పంచల్లో 21 పాలూ వ్యాప్రజాసేవకు అవధ్యులకు 1, ఆడవాళ్ల శ్రేయస్సుకు 30, పిల్లల క్షేమానికి 10 పనిచేస్తున్నవి

స్త్రీలు జాతీయ ఋణనిరసనకు తోడ్పడి పంచు వికాస కార్యక్రమానికి తోడ్పడాలని శ్రీమతి దుర్గాబాయి గారు అభ్యర్థించారు

అభివందనాలతో సభ ముగిసింది

జర్నలిస్టుల ఫెడరేషన్

అధ్యక్షుడుగా తిరిగి చలపతిరావుగారి ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 9 వర్కింగుజర్నలిస్టుల ఫెడరేషన్‌కి శ్రీ ఎం చలపతిరావుగారు తిరిగి 1954 సం॥కికూడా అధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు

నామినేషన్ల ఆఖరుతేదీ జూన్ 7 వాటికి చేరినవాటిలో ఈయన నామినేషన్ ఒక్కటే పరిగణనీయమైనది

తెలంగాణా కాంగ్రెస్ ప్రతినిధుల నిర్ణయం

బెజవాడ గోపాలరెడ్డిగారి వ్యాఖ్య

మద్రాసు, జూన్ 10 "తెలుగు భాష మాట్లాడే జిల్లాలన్నీ ఏకపరిపాలన క్రింద ఒకరాష్ట్రంగా ఏర్పడినట్లయితే ఆంధ్రులందరికీ అభ్యుదయం కాగలదనీ, కేంద్రప్రభుత్వంపట్ల ఆంధ్రులకు మంచిపలుకుబడి ఉండగలదనీ నేను తలుస్తున్నాను అయితే తెలంగాణ ప్రజలు నిర్ణయించు కోవలసిన బాధ్యత పూర్తిగా తెలంగాణా ప్రజలదే పర్కారు ఆంధ్రులకానీ, రాయలసీమ ఆంధ్రులుకానీ విశాలాంధ్ర కోసం తెలంగాణా ప్రజలనుమిగిలిన ఆత్రము చూపవలదనీ వామనవి ఐతే తెలంగాణాప్రజానీకంయొక్క హృదయమూ, అనేకమంది కాంగ్రెసువాదుల, కాంగ్రెసేతరులమనస్సు హైద్రాబాదు రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణంపైనే లగ్నమైందని నాకు బాగా తెలుసు అయితే, తెలంగాణా కాంగ్రెసు ప్రతినిధులు చేసిన రెండు రాష్ట్రాల తీర్మానం రాష్ట్ర కాంగ్రెసు సంఘంలో అధిక సంఖ్యాకుల అభిప్రాయం అని కానీ, తెలంగాణా ప్రజల వాస్తవమైన అభిప్రాయమని కానీ ఇప్పుడు చెప్పటానికి వీలు లేదు అది సమయం వచ్చినప్పుడు వారి హృదయం పరిగానే వెల్లడి కాగలదు" అని ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, హైద్రాబాద్ ఆంధ్రకాంగ్రెసువారు విశాలాంధ్ర నిర్మాణంపై చేసిన తీర్మానంపై 'ఆంధ్రపత్రిక' ప్రతినిధి అడిగగా చెప్పారు

శ్రీ గోపాలరెడ్డిగారు ఇలాఅన్నారు "ఈ తీర్మానం వాకిట్టి ఆశ్చర్యాన్ని కలిగించలేదు డా చెన్నారెడ్డిగారు కొంతకాలంగా ఈవిధంగా అభిప్రాయ పడుతున్నారని వాకు తెలుసు. రాష్ట్రకాంగ్రెసు తెలంగాణా ప్రతినిధుల సమావేశంలో అప్పుడు హాజరైనవారిలో అధికసంఖ్యాకులు వారి అభిప్రాయంతో ఏకీభవించినప్పటికీ, రాష్ట్ర కాంగ్రెసు మొత్తంమీద సభ్యులు వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారా అన్నది నేను చెప్పలేను తెలంగాణా ప్రత్యేక రాష్ట్రమైతేఆర్థికంగా స్వయంపోషకం కాగలదనే విషయంలో తగిన సమాచారంకూడా వాదగ్గరలేదు తెలంగాణాభవిష్యత్తును తెలంగాణా ప్రజలే నిర్ణయించుకుంటారు వారి అభీష్టానికి వ్యతిరేకంగా ఎన్నడూ జరగదు వారిలో అధికసంఖ్యాకులు విశాలాంధ్రకు అనుకూలురని వాకు తెలుసు"

బెజవాడ గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రి కామరాజ నాడార్, ఏ బి శెట్టి, సుబ్రమణ్యం, గారలను నిన్న కలుసుకుని పరిహారదుసమస్యలను గురించి స్థానీయులకు న్యాయంగా చర్చించారని తెలుస్తోంది

ఫ్రెంచి యానాం విలీనోద్యమం

ముమ్మరంగా సాగుతున్నదట

కర్నూలు, జూన్ 10 తూర్పు గోదావరి జిల్లాలోని ఫ్రెంచి స్థావరం యానాం భారతదేశంలో కలిసిపోయ్యాలనే విలీనోద్యమం సమధికోత్సాహంతో సాగిపోతున్నట్లు ఇక్కడికివచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

పారిస్ సమాలోచనలు విఫలమయినవి కనుక ఇక ఇప్పుడు ఈ పరిస్థితి నంతా భారతప్రభుత్వం సమీక్షించి యానాం భారతదేశంలో కలిసి పోయ్యాలనే విలీనోద్యమం సమధికోత్సాహంతో సాగిపోతున్నట్లు ఇక్కడికివచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

పారిస్ సమాలోచనలు విఫలమయినవి కనుక ఇక ఇప్పుడు ఈ పరిస్థితి నంతా భారతప్రభుత్వం సమీక్షించి యానాం భారతదేశంలో కలిసి పోయ్యాలనే విలీనోద్యమం సమధికోత్సాహంతో సాగిపోతున్నట్లు ఇక్కడికివచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

"పార్టీ విభేదాలపై బహిరంగ చర్చలు జరపకూడదు"

మైసూరుకాంగ్రెసుకు శ్రీఅగర్వాల్ హెచ్చరిక

బెంగుళూరు, జూన్ 9: "పార్టీకి సంబంధించిన విభేదాలపై బహిరంగంగా కాని, పత్రికాముఖంగా కాని, కాంగ్రెసుసభ్యులు వాదులాడుకోరాదు అంతరంగికంగా చర్చించి, నిష్కర్షగా అభిప్రాయాలు చెలిబుచ్చుకోవాలి ఇటువంటి ఈ విధానాన్ని ఉల్లంఘిస్తే కాంగ్రెసు అధిష్ఠానవర్గం కఠినంగా చర్యలు తీసుకుంటుంది" అని కాంగ్రెసు జనరల్ సెక్రటరీ ఎస్ ఎన్ అగర్వాల్ ఇవాళ మైసూరు కాంగ్రెసు సభ్యులకు స్పష్టం చేశారు

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సభ్యులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు జరిపిన రహస్య సమావేశంలో అగర్వాల్ పైవిధంగా చెప్పారు

సమావేశ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పైవిషయమే కాక, ప్రభుత్వంమధ్య కాంగ్రెసుపార్టీ మధ్య సహకారం పెంపొందడానికి అనువుగా ఒక సమన్వయసంఘం నెలకొల్పడం మంచిదని సూచించానని గూడా అగర్వాల్ తెలియజేశారు.

ఈ సమన్వయ సంఘంలో మంత్రివర్గ సభ్యులు కొందరూ, మైసూరు ప్రదేశ్‌కాంగ్రెసు సభ్యులు కొందరూ ఉండాలని ఆయన సూచించారు

అతి ముఖ్యమైన విషయాలలో విధానాలు నిర్ణయించి కాసవసభలో ప్రతిపాదించే సందర్భాలలో యీ కమిటీ బాటి పై చర్చలు జరిపి సమన్వయం కుదర్చవచ్చునని, అక్కడికి తెగని, పెద్ద సమస్యలేవైనా ఉంటే వాటిని కేంద్ర పార్లమెంటరీ బోర్డుకి ఉదహరిస్తే తుదినిర్ణయం చేయబడుతుందనీ ఆయన వివరించారు

కాంగ్రెసు సభ్యులలో విభేదాలు రాకడానికి గల కారణాలనుగురించి ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెసు కాసవసభ్యులు మొదలైన వారితో కాసు, చర్చించానని, ఈ విషయమై ఒక నివేదికను కొద్దిరోజులలో కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించగలనని అగర్వాల్ అన్నారు

శ్రీ అగర్వాల్ రేపు బయలుదేరి బొంబై వెళ్తారు. అక్కడినుంచి ఢిల్లీకి వెళుతారు.

మహబూబ్‌నగర్ జిల్లా హిందీ ప్రచార సమ్మేళనం

జడచర్ల, జూన్ 8 జడచర్ల స్వయం ఆయిలు మిల్లులో హిందీ అభిరుచుల సమావేశం 6 వ తేదీన జరిగెను ఈ సమావేశమునకు హైదరాబాదు హిందీ ప్రచార సంఘం కార్యదర్శి శ్రీ ఆంజనేయశర్మ, జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ మురళీశర్మ గారలు హాజరైరి జూన్ నెల 26, 27 తేదీలలో జడచర్లలో మహబూబ్ నగరం జిల్లా హిందీ ప్రచార సమ్మేళనాన్ని జరుపుటకు నిర్ణయించడమైనది శ్రీ రామకృష్ణ ధూత్ గారు సమ్మేళనమునకు అధ్యక్షతవహించెదరు. శ్రీ మేల్‌కోటేగారు సమ్మేళనమును ప్రారంభించెదరు. డిప్యూటీ మంత్రి శ్రీ వట్టెల్ల భూమంత రావుగారు ప్రదర్శనమును ప్రారంభించెదరు ఈ సందర్భంలో కవి సమ్మేళనం, సాహితీ సమ్మేళనం, లలితకళా సమ్మేళనం గూడా జరుగును వివిధ భాషలకు చెందిన పలువురు విద్వాంసులు ఈ సమ్మేళనాలలో పాల్గొందురని వే మారిశాస్త్రిగారు శర్మగారు వ్రాస్తున్నారు.

యూరప్ సైన్య నిర్మాణ పథకానికి ఫ్రెంచి పార్లమెంట్ కమిటీతిరస్కృతి

పారిస్, జూన్ 9 ఫ్రెంచి పార్లమెంటు కాలాపు విదేశ వ్యవహారాల సంఘంవారు నేడు బిరోపా సైన్య నిర్మాణ పథకాన్ని 6 ఓట్ల తేడాతో తిరస్కరించారు. ఫ్రెంచి పార్లమెంటు ఈ సమాధానాన్ని ఆమోదించక రాదని వీరు తమ ఓటుద్వారా తెలియజేశారు.

ఈ సైనిక సమాధానాన్ని గూర్చిన ప్రతిపాదనను ఓటుకు పెట్టగా 24 మంది ప్రతికూలంగానూ, 18 మంది అనుకూలంగానూ ఈ సంఘంలో సభ్యులు ఓటు చేశారు. ఇద్దరు తటస్థంగా వూరుకున్నారు.

ఈ బిరోపా రక్షణముండుల నిర్మాణాన్ని గూర్చిన ఈ సమాధానాన్ని ఇటలీ, ఫ్రాన్సులు ఇంకా ఆమోదించవలసి వుంది దీనిని 1952 లో తయారు చేశారు. ఈ ఒప్పందాలను పురస్కరించుకొని అటు బిరోపా రాజ్యాలు ఈ సైనిక మండలంలో చేరకపోయినా పశ్చిమ జర్మనీ సైన్యాలనూగా ఇందులో వుంటాయి

ఫ్రాన్సులో ఇంతవరకు పోటీపక్షాలు ఈ ఒప్పందాన్ని ఆమోదించ రాదని పట్టుబడుతూ వచ్చారు కాని మొన్న నీ మధ్య జరిగిన తూ ఫ్రెంచి సోషలిస్టు కాంగ్రెస్‌లో వీరు యీ విధానాన్ని మార్చుకున్నారు అయినా నేడు ఈ సంఘంలోని సోషలిస్టు ప్రతినిధులు, తమ పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా ఆ [illegible] ఓటు చేశారు. [illegible] పడ్డ నిర్ణయించారు.

గుంటూరులో అవ్వ కేట్లకు సమావేశ

మద్రాసు, జూన్ 10 ఆంధ్ర హైకోర్టు ప్రత్యేక ఉద్యోగి కోశాధ్యక్షులు కార్యదర్శి కామరాజ కృష్ణమూర్తి, అడ్వొకేట్ న మంగళాచారిగారలు ఇవాళ మద్రాసులో బయలుదేరి అడ్వొకేట్లుకు ఉన్న వసతి సౌకర్యాలనూచి రావడానికి గుంటూరు వెళుతున్నారు.

విద్యాశాఖ డైరెక్టర్

మద్రాస్, జూన్ 10 ఇంతవరకు ఆంధ్రరాష్ట్ర విద్యాశాఖ డైరక్టరుగా పనిచేస్తున్న డెప్యూటీడైరక్టర్ శ్రీ గుమ్మలరంగారావుపాయుడుగారు ఇవాళ డి ఎస్ రెడ్డిగారికి విద్యాశాఖ డైరక్టరు బాధ్యతలు అప్పగించారు

ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డిపార్టుమెంటు, మద్రాసు.

రాష్ట్రములోని సాంకేతిక విద్యాసంస్థలకు 1954-55 సం॥లో ప్రవేశము

ఈ డిపార్టుమెంటు యాజమాన్యముక్రింద నున్న సాంకేతిక విద్యాసంస్థల లోని డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశమునకు అర్హతలుగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

ఈ సంస్థలు 1-7-54 నేడిన తెరవబడును ప్రిన్సిపాల్సుకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 24-6-54

ఎస్ ఎస్ ఎల్. సి. లేక ఇంటర్మీడియెట్ పరీక్షాఫలితములు ప్రకటించిన తర్వాత, డిప్లమా కోర్సులలో ప్రవేశము పొందుటకు కావలసిన దరఖాస్తు ఫారమునకు, అర్బిడ్జ్ ప్రాస్పెక్టుసుకు కి అణాలు మనియార్డరుద్వారా గాని నేరుగాగాని ఆయా ఇన్‌స్టిట్యూటు ప్రిన్సిపాలుగారికి వెల్లించి పొందవచ్చును

ప్రవేశములకు సంబంధించిన వివరములు క్రింద తెలుపబడియున్నవి

ఇన్‌స్టిటూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ, వాకలిపేట, మద్రాసు-21

(1) లెదర్ టెక్నాలజీలో డిప్లమా కోర్సు కి (సంవత్సరములు) కోల్లపరిక్షమతో సంబంధముగలవారికి ప్రాధాన్యత యివ్వబడును. కనీసపు అర్హత - ఎస్. ఎస్ ఎల్ సి (కాలేజ చదువుకు ఎలిజిబిలిటీ)
రుసుము, సం॥వకు రు. 24/-లు
స్కాలర్ షిప్పులు నెలకు ఒక్కొక్కరికి రు. 30/-ల చొప్పున అయిదుగురికి యివ్వబడును

(ii) తోలు వస్తువులు తయారుచేయుటలో సర్టిఫికెట్ కోర్సు (8 సంవత్సరములు)
కనీసపు అర్హత 8-వ ఫారం ప్యాసయి ఉండవలెను కోల్లపరిక్షమతో సంబంధముగలవారికి ప్రాధాన్యత యివ్వబడును
రుసుము : సంవత్సరమునకు రు 12/-లు.
స్కాలర్ షిప్పులు : నెలకు ఒక్కొక్కరికి రు 20/-ల చొప్పున అయిదుగురికి యివ్వబడును

(iii) ఆర్టిజాన్ కోర్సు : (3 సం॥లు)
చదువను, వ్రాయను తెలిసియున్న పారిజనులకున్ను తోళ్ళపని వృత్తిగాగలవారికిన్ని మాత్రమే ప్రవేశము కలదు.
రుసుములేదు, కాని నెలకు ఒక్కొక్కరికి రు. 20/-ల వంతున 12 స్టయిపెండులు యివ్వబడును.

2 గవర్నమెంటు టెక్స్టయిల్ ఇన్‌స్టిటూట్, వాకలిపేట, మద్రాసు-21

(ఈ కోర్సులలో చేనికిని ట్యూషన్ రుసుము లేదు)

(i) నేతపనివారికి ప్రత్యేక కోర్సు (5 నెలలు)
వంశపారంపర్యంగా గాని వృత్తిగాగాని నేతపనివారై యుండి తమ మాతృభాషలో చదువను వ్రాయను తెలిసియుండి 20, 80 మధ్యవయస్సు గలవారికి మాత్రమే ప్రవేశము కలదు 30 మంది విద్యార్థులకు జీవనభృతి యివ్వబడును

(ii) అల్లికపనిలో ఆర్టిజాన్ కోర్సు (చేపద్దతి) (10 నెలలు)

(iii) చేనుగ్గము నేతలో ఇన్‌స్ట్రక్టర్ల కోర్సు (10 నెలలు)

(iv) చేపద్దతిని తెలుపుచేయుట, కంఠ చేయుట, గుడ్డల అడ్డకము చేయుటలో ఇన్‌స్ట్రక్టర్ల కోర్సు (10 నెలలు) ముగ్గురు విద్యార్థులకు జీవనభృతి యివ్వబడును } 8 వ తరగతి గాని 8-వ ఫారం గాని ప్యాసయి ఉండవలెను

(v) మరమగ్గము నేతలో స్పెషల్ కోర్సు (8 నెలలు) } వయస్సు 16 సం॥ లకు తక్కువ వుండరాదు

3. గవర్నమెంటు కాయిర్ స్కూల్, తేపూర్, కోయంబత్తూరు, మలబారు

కీచు (కాయిర్) తయారుచేయుటలో సర్టిఫికెట్ కోర్సు (2 సం॥లు)
లోకల్ కోర్సులనుండి, ప్రయివేటు స్కూళ్లనుండి వెయింటు టీచర్లు, 8-వ ఫారం గాని 8-వ తరగతి గాని ప్యాసై 17 సం॥లు, అంతకు పైన వయస్సు గల బాలురు, కాలికట చేర్చుకొనబడుదురు
దీనికి రుసుము లేదు. చేర్చుకొనబడిన అభ్యర్థులందరును ఒక్కొక్కరు నెలకు రు 18/-ల వంతున స్టయిపెండు పొందవచ్చును
దరఖాస్తు ఫారములు మూపరింటెండెంటు, గవర్నమెంటు కాయిర్ స్కూల్, తేపూర్ పోస్టు, కోయంబత్తూరు-3 నుండి పొందవచ్చును.

4 గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు, ఎగ్మూరు, మద్రాసు

(i) డిప్లమా కోర్సులు : సం॥నకు రుసుము

పెయింటింగులో అడ్వాన్సుడు కోర్సు	(1 సం॥)	రు 36/-
మోడలింగు	(3 సం॥)	రు. 36/-
కొయ్యపని (అడ్వాన్సుడు)	(2 సం॥)	రుసుములు లేదు.
కీటో మెటల్ వర్కు	(3 సం॥)	
ఎంగ్రేవింగు	(3 సం॥)	
కంసాలిపని	(3 సం॥)	
ఎనామెలింగు	(2 సం॥)	
కి లైసు	(3 సం॥)	

(ii) సర్టిఫికెట్ కోర్సులు : సం॥నకు రుసుము

జనరల్ క్రాఫ్టింగు	(2 సం॥)	రు 12/-
పెయింటింగు	(3 సం॥)	రు 80/-
కమర్షియల్ ఆర్టు	(3 సం॥)	రు 80/-
కమర్షియల్ ఆర్టులో అడ్వాన్సు కోర్సు	(1 సం॥)	రు 36/
కొయ్యపని ఎలిమెంటరీ	(3 సం॥)	రుసుము లేదు

పోలీ టెక్నిక్సులో ప్రవేశమునకు సాధారణ నిబంధనలు దిగువ తెల్పబడినవి :

వయోపరిమితి ఎస్ ఎస్ ఎల్. సి లు 1-7-54 నేడి నాటికి 16 సం॥ల లోపు, ఇంటర్మీడియేట్లు 20 సం॥ లోపు వయస్సు కలిగియుండవలెను పై సూచింపబడిన తరగతులకు వయోపరిమితి 2 సం॥లు పొడిగింపబడినది

కోర్సుల కాలపరిమితి అన్యథా తెలుపబడియున్నదే తప్ప, డిప్లమా కోర్సులకు 3 సం॥లు, సర్టిఫికెట్ కోర్సులకు 2 సం॥లు

ట్యూషన్ రుసుములు సినిమాటోగ్రఫీ & సౌండ్ ఇంజనీరింగ్ కోర్సునకు సం॥నకు రు 100/-లు ఇతర అన్ని డిప్లమా కోర్సులకు సం॥నకు రు 72/-లు పదరు రుసుము రెండు సమాన తప్పాలుగా చెల్లించవలెను టెక్నికల్ టీచర్స్ ట్రేయినింగు డిప్లమా కోర్సునకు రుసుము లేదు చేర్చుకొనబడిన విద్యార్థు అందరికిని నెలకు రు 30/-ల వంతున స్టయిపెండు యివ్వబడును పూర్తి టైము సర్టిఫికెట్ కోర్సులకు రుసుము లేదు సినిమా అపరేటర్ల కోర్సునకు మాత్రము సం॥నకు రు 50/-ల రుసుము చెల్లించవలెను పార్టు టైం సర్టిఫికెట్ కోర్సులకు సం॥నకు రు 12/-ల రుసుము వసూలు చేయబడును

స్టాలర్ షిప్పులు, స్టయిపెండ్లు కొద్దిమంది తక్కిన విద్యార్థులకు ఇవ్వబడును

5 సెంట్రల్ పాలిటెక్నిక్, పాప్‌హామ్సు బ్రాడ్వే, మద్రాసు

(a) డిప్లమా కోర్సులు (ఫుల్ టైము)
(1) సినిమాటోగ్రఫీ & సౌండ్ ఇంజనీరింగు.
(2) సివిల్ ఇంజనీరింగు
(3) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు.
(4) లేపల టెక్నాలజీ & కెమికెమిస్ట్రీ.
(5) మెకానికల్ ఇంజనీరింగు
(6) ప్రింటింగు టెక్నాలజీ.
(7) కాటన్ ఇంజనీరింగు
(8) టెక్నికల్ టీచర్సు ట్రేయినింగు (2 సం॥)

డిప్లమా కోర్సులు (పార్టు-టైం)
(1) ఎలక్ట్రికల్ ఇంజనీరింగు (4 సం)
(2) మెకానికల్ ఇంజనీరింగు (4 సం)
(3) ప్రింటింగు టెక్నాలజీ (3 సం)

(b) సర్టిఫికెట్ కోర్సులు (ఫుల్ టైం)
(1) కమ్మరపని
(2) కట్టడము, నిర్మాణపు డ్రాఫ్ట్సుమన్‌షిప్
(3) సినిమా అపరేటర్ కోర్సు (18 నెలలు)
(4) ఎలెక్ట్రిక్, గాస్ తాపటం పని
(5) ఫిట్టింగు, ఇరెక్టింగ్
(6) లైట్ మెటల్ కాస్టింగు
(7) మెకానికల్ డ్రాఫ్ట్సుమన్‌షిప్
(8) స్టీమ్ ఇంజను & బాయిలర్ అటెండెంట్సు కోర్సు
(9) మోటారు వైండింగు
(10) లైనోటైపు పర్కు
(11) జనరల్ మెకానిక్సు (5) సం॥లు

సర్టిఫికెట్ కోర్సులు (పార్టు టైం)
(1) కంపోజింగు, ప్రూఫ్‌రీడింగు
(2) ఎలెక్ట్రికల్ వైరింగు
(3) మెషీన్ మైండింగు, లైండింగు
(4) మోటర్ వర్కర్సు డ్రాయింగు
(5) ప్లంబింగ్, బిల్డింగ్ డ్రాయింగు
(6) కొయ్యపనివారి డ్రాయింగు

మరా—పార్టు టైం కోర్సులకు (డిప్లమా అండ్ సర్టిఫికెట్) రికగ్ నైజు కాబడిన పర్కు పాఠులలోని నిజమైన అప్రెంటిసులు మాత్రమే చేర్చుకొనబడెదరు

6 తమ్ముళనాడు పాలిటెక్నిక్, మధురై.

(a) డిప్లమా కోర్సులు :
(1) ఆటోమోటైల్ ఇంజనీరింగు
(2) సివిల్ ఇంజనీరింగు
(3) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు
(4) మెకానికల్ ఇంజనీరింగు

(b) సర్టిఫికెట్ కోర్సులు :
(1) జనరల్ మెకానిక్సు (5) (సం॥ లు)
(2) కమ్మరిపని
(3) లీరువాలు తయారు చేయుట
(4) ఎలెక్ట్రికల్ వైరింగ్
(5) ఫిట్టింగు, ఇరెక్టింగు
(6) ఆట బొమ్మలు చేయుట
(7) మూల్డింగు
(8) మెషీనిస్టులు, టర్నర్లు
(9) కంపోజింగు, ప్రూఫ్‌రీడింగు
(10) మెషీన్ మైండింగు, లైండింగు
(11) ఆటో వర్కింగు
(12) లైట్ మెటల్ కాస్టింగ్
(13) ఎలెక్ట్రిక్ & గ్యాస్ వెల్డింగు

7 - ఆర్థర్ హూపర్ పాలిటెక్నిక్, కోయంబత్తూరు.

(a) డిప్లమా కోర్సులు (1) ఆటోమోటైల్ ఇంజనీరింగు

(b) సర్టిఫికెట్ కోర్సులు
(1) ఆటో-వర్కింగ్, మెయింటెనెన్సు
(2) రేడియో వర్కింగు, మెయింటెనెన్సు

8 కేరళ పాలిటెక్నిక్, కోజికోడి.

(a) డిప్లమా కోర్సులు :
(1) కెమికల్ ఇంజనీరింగు
(2) సివిల్ ఇంజనీరింగు
(3) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు
(4) ఆహారపు టెక్నాలజీ
(5) మెకానికల్ ఇంజనీరింగు

(b) సర్టిఫికెట్ కోర్సులు :
(1) లీరువాలు వగైరా తయారుచేయుట (8 సం॥లు)
(2) ఎలెక్ట్రిక్, గాస్ తాపటం పని
(3) ఎలెక్ట్రిక్ వైరింగు
(4) జనరల్ మెకానిక్సు (8 సం॥లు)
(5) జనరల్ మెకానిక్సు (8 సం॥లు)
(6) లైట్ మెటల్ కాస్టింగు
(7) కమ్మరము పని
(8) ఫౌండరీపని
(9) మెషీన్సు & టర్నర్లు
(10) ఫిట్టింగు & ఎరెక్టింగు
(11) బొమ్మల తయారు

9 కర్నాటక పాలిటెక్నిక్, మెంగుళూరు

(a) డిప్లమా కోర్సులు :
(1) ఆటమోటైల్ ఇంజనీరింగు
(2) సివిల్ ఇంజనీరింగు
(3) మెకానికల్ ఇంజనీరింగు

(b) సర్టిఫికెట్ కోర్సులు :
(1) ఆటో-వర్కింగు
(2) లీరువాలు వగైరా చేయుట (8 సం॥లు)
(3) ఎలెక్ట్రిక్, గాస్ తాపటం పని
(4) జనరల్ మెకానిక్సు (8 సం॥లు)
(5) మేపు పని
(6) ఎలెక్ట్రిక్ వైరింగ్
(7) బ్లిక్ లేయింగ్ & మేపనరీ
(8) టర్నర్లు & మెకానిక్సులు

ప్రవేశము నకు అర్హతలు

ఆటోమోటైల్ ఇంజనీరింగు	ఫిజిక్సుగాని, మాథమాటిక్సుగాని, కెమిస్ట్రీగాని, అప్షనల్‌గా ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసుకు అర్హత పొందియుండవలెను
సివిల్ ఇంజనీరింగు	లేదా ఎకడమిక్ కోర్సునుగాని, ప్రీ-టెక్నలాజికల్ కోర్సునుగాని సెలెక్టు చేసికొనియుండి, ఎస్.ఎస్ ఎల్ సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండవలెను
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు	లేదా ఎకడమిక్ కోర్సునుగాని, ప్రీ-టెక్నలాజికల్ కోర్సునుగాని సెలెక్టు చేసికొనియుండి, ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండవలెను
మెకానికల్ ఇంజనీరింగు	లేదా సైఫర్ టెస్టులో కోర్సుల క్రింద ప్రీ-ఎకడమిక్ కోర్సును కాంపోజిట్ మాథమాటిక్సుతో గాని, ప్రీ-టెక్నలాజికల్ కోర్సును ఇంజనీరింగుతో గాని సెలెక్టు చేసికొనియుండి, ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసైయూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండవలెను
కాటన్ ఇంజనీరింగు	ఫిజిక్సుగాని, కెమిస్ట్రీగాని, కాటన్‌గాని జాయులజీగాని అప్షనల్‌గ ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసుకు అర్హత పొందియుండవలెను లేదా ఎకడమిక్ కోర్సునుగాని, ప్రీ-టెక్నలాజికల్ కోర్సునుగాని సెలెక్టు చేసికొనియుండి, ఎస్ ఎస్ ఎల్. సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండవలెను
టెక్నికల్ టీచర్స్ ట్రేయినింగు	ఎకడమిక్ కోర్సునుగాని, ప్రీ-టెక్నలాజికల్ కోర్సునుగాని జనరల్ లేక కాంపోజిట్ మాథమాటిక్సుతో సెలెక్టు చేసికొనియుండి, ఎస్ ఎస్ ఎల్. సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండవలెను లేదా ఎకడమిక్ కోర్సు గాని, ప్రీ-టెక్నలాజికల్ కోర్సునుగాని జనరల్ లేక కాంపోజిట్ మాథమాటిక్సుతో సెలెక్టు చేసికొనియుండి, ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండవలెను

ప్రవేశము నకు అర్హతలు

అహారపు టెక్నాలజీ	అప్షనల్స్ కెమిస్ట్రీలో ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసై, యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసుకు అర్హత పొందియుండవలెను లేదా ఎకడమిక్ కోర్సునుగాని, ప్రీ-టెక్నలాజికల్ కోర్సునుగాని సెలెక్టు చేసికొనియుండి, ఎస్ ఎస్ ఎల్. సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండవలెను లేదా ఎకడమిక్ కోర్సునుగాని ప్రీ-టెక్నలాజికల్ కోర్సునుగాని జనరల్ లేక కాంపోజిట్ మాథమాటిక్స్‌తో సెలెక్టు చేసికొనియుండి, ఎస్ ఎస్ ఎల్. సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండవలెను
ప్రింటింగ్ టెక్నాలజీ టెక్స్టయిల్ టెక్నాలజీ	ఫిజిక్సుగాని, మాథమాటిక్సుగాని, కెమిస్ట్రీగాని అప్షనల్‌గ ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసుకు అర్హత పొందియుండవలెను. లేదా ఎకడమిక్ కోర్సునుగాని, ప్రీ-టెక్నలాజికల్ కోర్సునుగాని సెలెక్టు చేసికొనియుండి ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండవలెను లేదా ఎకడమిక్ కోర్సును, లేక ప్రీ-టెక్నలాజికల్ కోర్సును జనరల్ లేక కాంపోజిట్ మాథమాటిక్సుతో సెలెక్టు చేసికొనియుండి, ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసై యూనివర్సిటీ కోర్సుల ప్రవేశమునకు అర్హత పొందియుండవలెను
సినిమాటోగ్రఫీ, సౌండ్ ఇంజనీరింగు	మాథమాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ అప్షనల్స్‌గ అర్హులలో ఇంటర్మీడియట్ లేక ఎల్ ఇ ఇ డిప్లమా హోల్డరు.
కెమికల్ ఇంజనీరింగు	మాథమాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ అప్షనల్స్‌గ అర్హులలో ఇంటర్మీడియట్
టెక్నికల్ టీచర్సు ట్రేయినింగు కోర్సు	మద్రాసు టెక్నలాజికల్ డిప్లమా ఎగ్జామినేషన్ బోర్డువారిచే జారీచేయబడిన తత్సంబంధపు డిప్లమాగాని దానికి సమానమైనదిగాని కలిగియుండవలెను

మరా - సైఫర్ టెస్టులో కోర్సులక్రింద ఇంజనీరింగు సబ్జెక్టుతో ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసయిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రేడియో వర్కింగుకు మాథమాటిక్సు లేక ఫిజిక్సుతో ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసై యూనివర్సిటీ కోర్సులకు అర్హత పొందియుండ వలెను ఎస్. ఎస్ ఎల్ సి పరీక్షలో సైఫర్ టెస్టు కోర్సుల క్రింద కాంపోజిట్ మాథమాటిక్సు తీసికొనియున్న వారికి ప్రాధాన్యత యివ్వబడును	
సర్టిఫికెట్ కోర్సులు	సినిమా అపరేటర్లకు ఎస్ ఎస్ ఎల్ సి పూర్తి చేసి యుండవలెను ఇతర సర్టిఫికెట్ కోర్సులకు - 8 వ తరగతిగాని 8 వ ఫారంగాని ప్యాసై యుండవలెను

జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్స్.

నందికొండ ప్రాజెక్టు: శ్రీ సంజీవరెడ్డి వివరణ

(1 వ పేజీ తరువాయి)

సభవారి తీర్మానాన్ని అమలుజెయ్యడానికి తీసుకోవలసిన చర్యలనుగూర్చి 13 వ మంత్రివర్గంవారు ఆలోచిస్తారా?

జ: ఇందులో ప్రత్యేకించి ఆలోచించవలసినది ఏముందికి? కొత్త ఏముందికి? కాంగ్రెసు మధ్యనిషేధ విధానానికి ప్రాతిపదికగ సిద్ధాంతాలకు భిన్నంగా తన వరకు రామమూర్తి కమిటీ సిఫార్సులు అమలుజరుపబడగలవు అది మనస్య ఏమీకాదు

అహారధాన్యాల రవాణా

ప్ర: ఆంధ్ర ప్రభుత్వ ఆహారధాన్యాల విక్రయ విధానం ఎల్లా ఉన్నదికి?

జ: మునుపటి మినులుకాస్త్రం గనుక ఇదునుపొరుగు రాష్ట్రాలతో సరఫరా చెయ్యడానికి కొత్తలో ఒకవిధానాన్ని ఆలోచించి నిర్ణయించాము అది అమలుజరిగిపోతోంది. దాన్ని గూర్చి ఎవ్వరూ ఆలోచించడం లేదు

సరిహద్దుల సమస్య

ప్ర: సరిహద్దుల సమస్య ఇప్పుడు గోష్ఠిగా చర్చించవచ్చునని ఆంధ్ర ముఖ్యమంత్రి చెబుతున్నారు సరిహద్దుసంఘం కావాలని మద్రాసు ముఖ్యమంత్రి చెబుతున్నారు మీరు ఏమార్గం సూచిస్తారు?

జ: నా దృష్టియంతా వారివారి అభిప్రాయాలు తెలియచేశారు వారి అభిప్రాయాలనుగూర్చి నన్ను మీరు అడగకూడదు జవాబుదారీతనం, నన్ను హితత్వము అనే సిద్ధాంతముపై ఈ సమస్యను సమరసంగా పరిష్కారం చేసుకోగలమని నేను భావిస్తున్నాను.

ఆంధ్ర హైకోర్టు

ప్ర: ఆంధ్ర హైకోర్టు స్థాపన ఏర్పాట్లు ఎట్లున్నవి? ఎంతవరకు కార్యరూపానికి వచ్చాయి?

జ: ఆంధ్రహైకోర్టు జూలై 15 ఏర్పాటు గా కావాలి చురుకుగా ఏర్పాట్లు జరుగుచున్నవి.
న్యాయమూర్తులు అర్హులు ఉండవచ్చు జూలై 15 న ఆంధ్రహైకోర్టు ప్రారంభం అవుతుంది.

ఆంధ్రదేశపు జాతీయఋణం వసూళ్లు

ప్ర ఆంధ్రరాష్ట్రంలో జాతీయ ఋణసేకరణ మందకొడిగా ఉన్నదని భారత ఆర్థికమంత్రి వ్రాసారట దాన్ని గూర్చి ఏమి చెబుతారు?

జ: ఇంతవరకు అధికంగా ఉండవచ్చు. ఆంధ్ర ఆర్థికమంత్రి త్వరలో ఆంధ్రదేశమంతా తిరుగుతూ ఋణసేకరణ చురుకుగా జరగడానికి తలపెట్టి ఉన్నారు

శ్రీ కాంకటేశ్వర విశ్వకళాపరిషత్తు

ప్ర శ్రీ కాంకటేశ్వర విశ్వకళాపరిషత్తు తిరుపతిలో ప్రారంభ మవుతుందా?

జ: రాష్ట్రపతి ఆమోదం ఈబిల్లుకు త్వరలో వస్తుంది. ఈ నెలాఖరు లోపల ఏర్పడవలసి వస్తుంది. కార్యవర్గాలు జరుగుతున్నవి

బర్మియాల్ జిల్లాలో పోలీసు కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

ఏర్పాటుచేయకుండా సిక్కులను అనుమతిస్తే రథసప్తమినుండి భయంతో కాదు ఆ సిక్కులకు అనుమతి నిరాకరించామని పాక్ ప్రభుత్వం వివరించింది

ఈ కారణం ఇండియా పైకము పంపకాలు వివరించబడింది

ఎం ఎ ఖురేషీ

ఆసియా మూర్తిశాస్త్రాల ఆర్థిక సంఘ అధ్యక్షుడు ఎం ఎ ఖురేషీ పాకిస్థాన్ ప్లానింగుసంఘానికి ఒక సంవత్సరం పాటు ఆర్థిక సలహాదారుగా నియమించబడ్డారు

పాకిస్థాన్ కోర్కెపై సమితి ఖురేషీని ఏడాదిపాటు జదలిపెట్టింది. 1944 లో ముస్లింలీగ్ ప్లానింగుకోర్టుకి సలహాదారుగా కీ॥ శే॥ జాన్ మాయదను నియమించారు

పాకిస్థాన్ ఫిల్ములు

ఇండియా ఫిల్ములు పాకిస్థాన్‌లో పాకిస్థాన్ ఫిల్ములు ఇండియాలో సంపే అవకాశాలనుగురించి చర్చించే నిమిత్తం పాక్ ఫిల్ము నిర్మాతల తరఫున ఒక రాయబారవర్గం పాకిస్థాన్ వాణిజ్య మంత్రిని కలుసుకుంది

పాకిస్థాన్ ఫిల్ముల శ్రేయోరక్షణలకు ప్రభుత్వం సదా సహాయపడుతుందని మంత్రిగారు చెప్పారు.

"పాకిస్థాన్ బుకాయింపు" అఫ్ఘాన్ మంత్రి విమర్శ

అఫ్ఘనిస్థాన్‌కు బదులు టన్నుల శస్త్రాస్త్రాలు సరఫరా చేశామని పాకిస్థాన్ చెప్పకోడం కుట్ర బుకాయింపు అసత్య ప్రచారమనని పాకిస్థాన్‌లో అఫ్ఘాన్ మంత్రి సర్దార్ నయీముద్ ఖాన్ ఇవాళ అన్నారు

పాకిస్థాన్ గోధుమలు పంపుమని అఫ్ఘాన్‌స్థాన్ అడిగినప్పుడు కూడా అబద్ధమని అయిన అన్నారు.

కాబుల్ పాకిస్థాన్‌నుండి ఒక్క రవ్వ శస్త్రాస్త్రాలు పుచ్చుకోలేదు, గోధుమలు పంపుమని అంతకన్నా అడగలేదు అని అఫ్ఘాన్ మంత్రి నొక్కి చెప్పారు

అఫ్ఘాన్ స్థానికి రెండు టన్నుల శస్త్రాస్త్రాలు పంపామనీ, త్వరలోనే 10 వేల టన్నుల గోధుమలు పంపుతామనీ పాక్ ఆహారమంత్రి ఖాన్ అబ్దుల్ కయూం ఖాన్ చెప్పినట్లుగా రేడియో పాకిస్థాన్ పేర్కొంది

బొంబాయిమార్కెట్

బొంబాయి, జూన్ 10 ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి

కండి (100 కు)	155-8-0
బంగారం (1 కు)	85-7-0
సూజరీస్	58-12-0

కలకత్తామార్కెట్ ధరలు: 155-10-0 85-12-0, 58-0-0

యుద్ధవిరమణ పర్యవేక్షణ

(1 వ పేజీ తరువాయి)

ఒప్పందం చాలా కష్టసాధ్యమే అవుతుంది

తటస్థసంఘం కేవలం మెజారిటీ వోటుతో తమ నిర్ణయాలను విధించాలని చూసినా లాభంఉండదు కొన్ని రాజ్యాలు అమెరికా విధానాన్నే మక్కికిమక్కి అనుసరిస్తున్నందువల్ల పనూ వేళం పాకటం కష్టమవుతున్నది ఫ్రాన్సులో యుద్ధంకావాలనే వర్గాలు ఎట్లా కలుగజేస్తాయో అట్లే కొన్ని తీసుకునే నిర్ణయాలు ప్రయత్నాలు జరుగుతున్నాయి నిష్పాక్షం స్వతంత్రం త్రోయ్ద మూన్ని భగ్నపరచాలన్న ఉద్దేశంతో ఫ్రెంచి ప్రభుత్వం వియట్నాం (బావ్ దాయ్ పక్షం) వర్గంలో రెండు ఒప్పందాలను కూడా చేసుకున్నది ఇండోచైనా సమస్య పరిష్కారం కావాలంటే సైనిక సమస్యలతోపాటు రాజకీయ సమస్యలనుకూడా చర్చించాలి" అని చౌ ఎన్ లే వివరించారు

ఈ సంప్రదింపుల తో పాటుగా, యుద్ధవిరమణ నిబంధనలకుపై ఫ్రెంచి, విట్మిన్ ప్రతినిధులమధ్య సంప్రదింపులు మాత్రం కొనసాగుతూనే ఉన్నవి

తిరిగి తమ రాజ్యాల సమావేశం జరుగుతుంది

న్యా॥ చంద్రారెడ్డిగారి కుమార్తె వివాహం

మద్రాసు, జూన్ 10: మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిగారికుమార్తె చి॥ సౌ॥ ప్రమీలాకుమారికిని, నెల్లూరుజిల్లా ఎల్లమందెం గ్రామస్థులు శ్రీ. సుబ్బరామిరెడ్డిగారిపుత్రులు చి॥ శ్రీ లక్ష్మారెడ్డి (స్కూల్ కంపెనీ అకౌంటెంట్ మేనేజరు) కి మన ఉదయం అడయారులో వైదికంగా వివాహం జరిగినది వివాహానికి పలువురు ప్రముఖులువచ్చి వధూవరులు కాశీర్వదించారు వివాహానికి వచ్చిన వారిలో ఈ ప్రముఖులు ఉన్నారు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడారు, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కాలేల కాంకటరావు, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్ర హైకోర్టు ప్రత్యేక కోర్టుల న్యాయమూర్తి శ్రీ కోటా సుబ్బారావు, ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, మద్రాసు ప్రభుత్వ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఎ. మి. పెట్టి, మద్రాసు విద్యామంత్రి శ్రీ. సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి హోలాకార్య సీతారామరెడ్డి, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్ర అడ్వొకేట్ జనరల్ దుర్వూరి సర్వరాజు, గవర్నమెంటు ప్లీడరు పెనుమట్ల సత్యనారాయణరాజు, ఆంధ్ర పబ్లిక్ ప్రాసిక్యూటరు డి తుమ్మి కన్నయ్య నాయుడు, మాజీ న్యాయమూర్తులు శ్రీ వి. పోమయ్య, శ్రీ ప్రత్తిపాటి సత్యనారాయణరావు, శ్రీ. పి. లక్ష్మణరావుగారలు ఆంధ్ర సర్విసెస్ కమిషను అధ్యక్షులు శ్రీ చిర్రావూరి విశ్వనాథం మూర్తి, సర్విస్ కమిషను సభ్యులు శ్రీ రంగసాని రామిరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరు అయోధ్యాపురం రాఘవరెడ్డి, మతదాయాల కమిషనరు శ్రీ రెడ్డివారి వెంకట రెడ్డి, సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ కె ఎస్ సుబ్రహ్మణ్యం నాయుడు గారలు అతిథులకు చందన తాంబూల ఫలాదికములు పంచిపెట్టబడినవి

శ్రీ ఎంబెరుమన్నారు చెట్టి సోదరుని వివాహం

పెరుమాళ్ చెట్టి కంపెనీకి చెందిన శ్రీ ఎం పెరుమాళ్ చెట్టి గారి పోదరుడు శ్రీ ఎతిరాజులు చెట్టిగారి కుమారుడు శ్రీ వి. సేతురామునకు, శ్రీ వి పార్థసారథి చెట్టిగారి కుమార్తె చి॥ సౌ॥ వి. శ్రీదేవికిని ఇవాళ ఉదయం కీల్పాకలో వైభవంగా వివాహం జరిగింది పలువురు పురప్రముఖులు వివాహానికి వచ్చి వధూవరుల కాశీర్వదించారు అతిథులకు చందన తాంబూల ఫలాదికములు కలవు లివ్వబడినవని

శ్రీ సంజీవరెడ్డి

మద్రాసు, జూన్ 10: ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డిగారు ఇవాళ కర్నూలునుంచి బొంబాయిమెయిల్లో మద్రాసు వచ్చారు. ప్రభుత్వ అతిథిగృహంలో అవతరిస్తున్నారు ఎల్లుండికి కర్నూలు చేరుతుంటారు.

పారా నేరాలు

మద్రాసు, జూన్ 10: 5 పారాలాయి బుద్లు కలిగివున్న నేరానికి చిన్నబాబు (రాయపురం) కు రెండువారాల కఠిన శిక్షను, దళారీలకోసారకు రెండు నెలల కఠిన శిక్షను మద్రాసు 8 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు విధించారు.

45 మంది అరెస్టు

మద్రాసు, జూన్ 10 మద్రాసు సెంట్రల్ స్టేషనులో అతకాయిలుగా తిరుగుతున్న 45 మంది పిల్లకాయలను పోలీసులు పట్టుకున్నారు

సింహళప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం

స్వపక్షంవారి పలుకుబడి పెంచ ప్రయత్నిస్తున్నదట

కొలంబో, జూన్ 10: సింహళ ప్రతినిధులసభ లన్నీ కలిసి కొలంబల ప్రభుత్వం మీద తీసుకువచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానంమీద రేపు పార్లమెంటు చర్చిస్తుంది

ప్రధాని కొలంబల తనపక్షం సభ్యులందరికీ ఇటీవల బ్రాహ్మణ ఒక ఉత్తరం మూలంగా ఈ తీర్మానం ప్రత

రాష్ట్రవార్తలు

విజయనగరం

స్థానిక కస్తూర్బా పశువాలయ సభ్యుల వార్షికోత్సవం శ్రీ కోటంరాజు భాస్కర రామమూర్తిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ గురిజాడ సూర్యనారాయణగారు వార్షిక నివేదిక చదివారు. అనంతరం యీ దిగువ వారిని పాలకవర్గంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు కోటంరాజు భాస్కర రామమూర్తి, ఉపాధ్యక్షులు ఎనమండ్ల నారాయణమూర్తి, మాటూరి సూర్యప్రకాశం, ప్రభావ కార్యదర్శి గురిజాడ సూర్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శులు శ్రీ జి. వి. వి. రామదాసు, కె. కృష్ణమూర్తి, సభ్యులు పి. పద్మనాభెట్టి, పి. హెచ్. వి. జోగారావు, మాతి జానకీనారాయణరావు, ఆర్. జి. విశ్వనాథ అయ్యరు, ఆర్. రామానుజం.

సభ్యకళా సమితివారు పశువాలయానికి వాటిక ప్రదర్శనద్వారా 116 లు విరాళమిచ్చినందుకు కృతజ్ఞత తెలిపారు.

రేపల్లె

4వ తేదీ రాత్రి "పల్లెకోన" గ్రామమందు శ్రీ చల్లగాలి రఘుపతిరాజుగారి ఆవరణలో ఈ తాలూకాలో గల వివిధ గ్రామ భట్టరాజసంఘీయుల సమావేశం డాక్టర్. యం. వి. మూర్తిరాజు (ఆంధ్ర దేశ భట్టరాజ సంఘాధ్యక్షులు) వారి అధ్యక్షతన జరిగినది. శ్రీ చల్లగాలి సూర్యనారాయణరాజుగారి ప్రార్థనతో సభ ప్రారంభమైంది. చక్రాల వెంకట్రామరాజకవి. స్వాగత పద్యములు చదివారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ చల్లగాలి గోపాలరాజుగారు స్వాగతమిచ్చారు. తదుపరి శ్రీ మూర్తిరాజుగారు సంఘము యొక్క భావి కార్యక్రమము అభివృద్ధి యింతవరకూ చేసిన కృషి సమీక్షించారు. శ్రేయోభిలాషులు చక్రాల సుబ్బరాజుగారు, గాదిరాజు రామకృష్ణరాజుగారు, చక్రాల తిరుపతిరాజుగార్లుపన్యసించారు. తర్వాత అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ తలపెట్టిన ఆదుర్శ పాలుదాయక భూమి, వ్యవహార నిమిత్తమై విరాళములను కోరగా పల్లెకోన గ్రామ సంఘీయులు, తమ ఉమ్మడి పొమ్ముమండి 116లు విరాళముగా యిచ్చారు.

విశాఖపట్టణం

ఈ పట్టణ వెనుకబడిన జాతులసభ, మే 30 తేదీన యిక్కడ సిటి హైస్కూలు ఆవరణలో, గొతు లచ్చన్నగారి అధ్యక్షతన జరిగినది. వెనుకబడిన జాతుల ఆర్థిక స్థితిగతులుగురించి, వెనుకబడిన జాతుల కమిషన్‌కు సమర్పింపబోవు నివేదికగురించి చర్చించారు. పాయంత్రం లచ్చన్నగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీయుతులు కొక్కిం లక్ష్మీనరసింహంపోరబత్తిన రంగనాయకులు బి. బి. ఎస్ పాత్రుడు వెనుకబడిన జాతుల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం యింతోధిక శ్రద్ధ చూపాలని అన్నారు. శ్రీ చింతకంటి మోసెస్ గారి వందనాలతో సభ ముగిసింది.

గుడివాడ

ఇటీవల ఈ పట్టణ మహిళాసంఘ కార్యవర్గ సమావేశం శ్రీ మూడెడ్ల రామారావుగారి భవనంలో ఎం. స్వరాజ్యలక్ష్మిగారి అధ్యక్షతన జరిగింది. సెంట్రల్ పోషల్ వెల్ ఫేర్ బోర్డువారు పేదపిల్లలకు, స్త్రీలకు చేతిపనులు వగైరా ఉచితముగా బోధించుటకు గాను గుడివాడ పట్టణ మహిళా సంఘమునకు 1000 రూ॥ లు ఇచ్చినందులకు వారికి తమ కృతజ్ఞత తెలియపరచాము. సెంట్రల్ పోషల్ వెల్ ఫేర్ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ గారిని ఆంధ్రరాష్ట్ర పర్యటనలో గుడివాడ పట్టణమునకు ఆహ్వానించుటకు, తీర్మానించారు.

కొవ్వూరు

కొవ్వూరు తాలూకా ప్రజాసోషలిష్టుపార్టీ కార్యకర్తలు మురియు పాలు భూతిపరుల సమావేశము నిన్న శ్రీ జాక్టరుబాబ్జి వేణుగోపాలంగారి అధ్యక్షతన సమావేశమై ప్రస్తుతముకొవ్వూరుశాసనసభాలో జూన్ 20 వ తేదీ నుండి జరుగనున్న భూదానయజ్ఞయాత్రను బలపర్చుటకు తీర్మానించారు.

శ్రీయుతులు కుంటముక్కల బుచ్చిరాయుడు (కార్యదర్శి) వారణాసి సుబ్బారావు (సహాయకార్యదర్శి) కె. యస్. సుందరవం(సహాయకార్యదర్శి) కోసూరి పుల్లయ్య, సుందరపు అప్పారావు, కందికొండ భానుమూర్తి, కొడవంటి బుల్లిరాజు, ఎలమాటి సత్యనారాయణ, కస్సే అమ్మారావు, కనుమూరి జానకీరామరాజు, సూరి పూర్ణానందరావు (సభ్యులు) గార్లను తాలూకా కార్యవర్గముగా ఎన్నుకొన్నారు

జనాబ్ షేక్ నాసూర్ సాహేబ్ వందనములతో సభ ముగిసినది.

గుంటూరు

అగ్రహారంలోని ముల్లేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవం జయప్రదంగా నిర్వహింపబడింది. ఈ సందర్భంలో కొప్పరపు పోదర కవులలో పెద్దవారి కుమారులు నీలారావు ప్రపాదరావుగారి ఆస్థానభవనము, శ్రీ పిల్లలమర్రి రామదాసు భాగవతార్, కనగల వెంకటప్పయ్య శాస్త్రిగారల హరికథాకాలక్షేపము, శ్రీ మహావాది వెంకటప్పయ్య శాస్త్రి, బ్రహ్మశ్రీ క్రొవ్వి సత్యనారాయణ శాస్త్రిగారల గానకచ్చేరి శ్రీ పేరి సూర్యనారాయణ శాస్త్రిగారి సాహిత్య, తర్క, వేదాంత శాస్త్ర విషయ చర్చ ప్రసంగములు ఏర్పాటు చేయబడినవి

దేవాలయ ఎక్జిక్యుటివ్ ఆఫీసరు శ్రీ నండూరి శ్రీ రామారావుగారు యిచ్చట నుండి నంబూరు బదిలీచేయబడిన సందర్భంలో వారికి వీడ్కోలు సభ కూరు ఏర్పాటు చేయబడి వైభవంగా నిర్వహింప బడింది.

పార్లమెంటు సమావేశం

ఆగస్టు 23 వ ప్రారంభం

పార్లమెంటు వచ్చేసమావేశం తిరిగి ఆగస్టు 23 తే ప్రారంభమవుతుందని తెలుస్తున్నది. ఈసమావేశం 6 వారాలపాటు జరుగగలదని భావించబడుతున్నది.

ఉస్మానియా కళాశాలలో బాలికలకు ప్రవేశం

కర్నూలు, జూన్ 9 ఈ పట్టణంలోని ఉస్మానియా కళాశాల ప్రారంభించబడినప్పటినుంచీ అందులో ఇంతవరకూ బాలికలను చేర్చుకోలేదు కాని యీ యేటినుంచీ బాలికలను కూడా చేర్చుకోవాలని అక్కళాశాల అధికారులు అనుకొంటున్నారు ప్రస్తుతం యీకళాశాల మదరాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగాఉన్నది. కనుక బాలికలను కూడా చేర్చుకోవడానికి అనుమతించవలసిందిగా కోరుతూ కళాశాల అధికారులు మదరాసు విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుకు వ్రాశారు. అయన ఆమోదం వచ్చేలోగా వివిధ తరగతులలో చేరదలచుకొన్న బాలికలవద్ద తాత్కాలికంగా కళాశాల అధికారులు దరఖాస్తులు తీసుకొంటున్నారు.

మదరాసునుంచి ఇక్కడికి బదిలీ అయిన ఆంధ్ర సెక్రటేరియట్ ఉద్యోగులకు మా తైలకు కళాశాలవిద్యా సౌకర్యం కలిగించడానికి గాను యీ కొత్త యేర్పాటు చేస్తున్నారు

కళాశాలలో బాలికలకు కావలసిన సౌకర్యాలు కలిపించడానికి అయ్యే ఖర్చులో సగభాగం ఆంధ్ర ప్రభుత్వం భరిస్తుంది

మున్సిపల్ ఛైర్మన్ల, కౌన్సిలర్ల సమావేశం

నెల్లూరు, జూన్ 9 మున్సిపల్ ఛైర్మన్ల కౌన్సిలర్ల సమావేశం ఈ నెల 18వ తేదీన నెల్లూరు వెంకటేశ్వర టాకీసులో ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతన జరుగుతుంది ప్లానింగుమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు సభ ప్రారంభిస్తారు స్థానిక సంస్థల మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

"తెలుగు రాయచూరు జిల్లాను ఏర్పాటుచెయ్యాలి"

శ్రీ

గొట్టిముక్కల కృష్ణమూర్తి

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెసు సభ్యుడు

రాయచూరు జిల్లాలోని గద్వాల, అలంపురం తాలూకాలు తెలుగు ప్రాంతాలు.

ఈ తాలూకాలకు ఒకవైపున మహబూబు నగరం జిల్లా, వేరొకవైపున ఆంధ్ర తాత్కాలిక రాజధాని కర్నూలు పట్టణములూ ఆనుకొనియున్నవి. కృష్ణానది కీలవొడ్డున గద్వాల, ఆవలి వొడ్డున మహబూబునగరం జిల్లాలోని అత్మకూరు తాలూకాయున్నది. తుంగభద్రా నదికి యీవల అలంపురము-రాజవోలిగ్రామములు, ఆవల కర్నూలు, కర్నూలు తాలూకాలోని సుంకేసుల గ్రామమూ యున్నది నదులు దాటి ప్రజలు నిత్యవ్యవహారములు జరుపుకొనుచునే యున్నారు.

అనాదినుండి యీ రెండు తాలూకాల కాంగ్రెస్ వ్యవహారములు మహబూబు నగరం జిల్లా కాంగ్రెసు కమిటీతోనే సంబంధం కలిగియున్నవి వచ్చే సెప్టెంబరు నెల 22వ తేదీనుండి యీ రెండుతాలూకాల కాంగ్రెసు కమిటీలను మహబూబునగరం జిల్లా కాంగ్రెసు నుండి విడతీసి రాయచూరు జిల్లా కాంగ్రెస్‌తో చేర్చవలసినదిగా ప్రదేశ కాంగ్రెస్ వారు పత్రికాప్రకటన చేసినారు. భాషారాష్ట్ర విభజనా సందర్భపు ఈ సమయంలోనే ప్రదేశ్ కాంగ్రెసు వారు యీ తాలూకాలపై అకారణ నిరాదరణలుచూపుట దురదృష్టం.

అఖిల భారత కాంగ్రెస్ నియమావళిలో రెండవ ఆర్టికలులోని 'నోటు' మాత్రమే వీరికి జేజేనికి ఆధారంకాగలదు. కాని ఆ నియమావళిలోని రెండవ ఆర్టికలులో సాధ్యమగు సంతవరకు తాలూకా కమిటీలు పరిపాలనా కేంద్రాలకు రమారమి అందుబాటులో యుండవలయునని యున్నది.

ఇక అదే నియమావళిలోని మూడవ ఆర్టికలు (సి) లో అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గము ప్రదేశ కాంగ్రెస్ అభిప్రాయముల ననుసరించి. విచారించి". ఒక జిల్లాను కొనిజిల్లాలోని కొంతభాగము నుగాని ఇంకొక ప్రదేశకాంగ్రెసులో చేర్చవచ్చును" అని యున్నది. దీని నిబట్టి గద్వాల అలంపూరు తాలూకాల కాంగ్రెస్ కమిటీలను అకస్మాత్తుగా, రాయచూరు జిల్లాలో కి మార్చుటం ప్రదేశకాంగ్రెస్ వారి కారణముగా మాత్రమే అని తెలియుచున్నది.

ఇప్పటికీనీ మించినదిలేదు. ఆర్టికలు రెండుప్రకారము రాయచూరునకు చేరవలసియుండినా మూడవ ఆర్టికలు (సి)ప్రకారము మహబూబునగరంలో యుంచునట్లు ప్రదేశకాంగ్రెస్ యత్నించవచ్చును. ప్రజాభిప్రాయమునకు కనీసపు ప్రాధాన్యమయినా యిచ్చే యడల వీనిని యథారీతిని యుంచవలయును. మహబూబునగరంలో యీ తాలూకాలుండరాదు అనే పట్టింపే యుండినయడల యీ తాలూకాల ప్రజలూ కాంగ్రెస్ కార్యకర్తలు సుతరామూ రాయచూరు కాంగ్రెస్ పెత్తనంక్రింద యుండజాలరు. కనుక సమీపమందలి కర్నూలు(ఆంధ్ర తాత్కాలికరాజధాని) జిల్లాకాంగ్రెస్‌కు తాలూకా కాంగ్రెస్ కమిటీలు చేర్చబడవలయును. మూడవ ఆర్టికలు (సి) ప్రకారం ఈ మార్పు జేయ వీలుంది కనుక చేయవలయునని నిరోరుచున్నాము.

పరిపాలనా సౌలభ్యందృష్ట్యా ఆలోచించినగా ప్రభుత్వపు అన్నిశాఖా వ్యవహారములు పూర్తిగా రాయచూరుతో సంబంధం కలిగియుండ లేదు ఆటవీశాఖ, అమ్మకంపన్ను, ఆదాయపుపన్ను వగైరాశాఖల వ్యవహారములు మహబూబునగరంతోనూ, విద్య రెవిన్యూ, అబ్కారీ,పోలీసు వగైరాలు రాయచూరుతోనూ సంబంధం కలిగియున్నందున కాంగ్రెస్ నియమావళిలోని రెండవ సూత్రంకూడ పూర్తిగా యీఉభయ తాలూకాలకు వర్తించజాలదు.

రాయచూరు భవిష్యత్తు

ఇక రాయచూరును గురించిన యంశము మిగిలినది రాయచూరు నగరమూ, తాలూకా గ్రామాలుకూడ యితర కర్నాటకపు తాలూకాలకన్న గద్వాలఅలంపురము తాలూకాలతో పెనవైచుకొనియున్నవి. రాయచూరు పట్టణమందలి సుమారు 40 శేర 50 వేల జనాభాలో నూటికి 80 శేర 40 కి మించి కర్నాటకులు లేరు కొన్నివేల ముస్లిం జనాభా, పోగా, మిగతా వారు మునకు మించి ప్రజలు తెలుగే తమ మాతృభాషగా గలిగియున్నారు

రాష్ట్ర విభజన జరిగాక గద్వాల, అలంపూరులు మినహాయించి ఈజిల్లా సంయుక్తకర్నాటక రాష్ట్రమున చేరిపోవలసి యుండును. తత్పరిణామంగా రాయచూరు నగరమునకు ఆర్థిక, వ్యాపారాది అనేక విధములు గొడ్డలిపెట్టు అవుతుంది. సంయుక్త కర్నాటక రాష్ట్రము మ్యాపును పరిశీలించినయడల పదిరు రాష్ట్రమున నొళకొనుటకు తీసి పారవేసినట్లుగా ఈ ప్రాంతం యుండి పోగలదు. దీనివలన కర్నాటకపు యితర మండలములు పొందే సౌకర్యాభివృద్ధులు రాయచూరునకు లభించవు బొంబాయి, హైద్రాబాదు నగరములకు మధ్యనగల రాయచూరు నగరము ప్రాముఖ్యస్థి రెంటికి చెడిన రేవడి కాగలదు.

రాయచూరు నగరమునందలి అధిక సంఖ్యాకులగు ఆంధ్రులందరూ తెలుగు మాటాడు వారు అధికజనుల కనుకూలంగా నిర్ణయములు జరుగవలసి యుండడం ప్రజాస్వామ్య విధానం కాబట్టి రాయచూరు పరిసరాల అధిక సంఖ్యాకులగు కోటరులందరు తెలుగు వారవడం చేతనూ-వారందరికీ ఇప్పటికే తెలుగు వాంఛాయుతులై యున్నందు నను రాయచూరు తాలూకాను తెలంగాణలో చేర్చవలెను.

రాయచూరుజిల్లా

మహబూబునగరం జిల్లాలో 11 తాలూకాలున్నవి. రాయచూరు జిల్లాలోనూ 11 తాలూకాలున్నవి ప్రభుత్వ వ్యవహారముల సౌలభ్యత దృష్ట్యా చూచినా యిది చాల పెద్ద జిల్లాలుగా యున్నవి. యీ 2 జిల్లాలలోనికొన్ని తాలూకాలు ఒకదానికింకొకటి కలుసుకొని యున్నందున మహబూబు నగరం జిల్లాలోని అత్మకూరు, వనపర్తి, కొల్లాపురం, మక్తల్ తాలూకాలున్నూ, రాయచూరుజిల్లాలోని గద్వాల అలంపూరు, రాయచూరు తాలూకాలు నూ కలిపి రాయచూరుజిల్లా అనే పేరుతో యింకొక తెలుగు జిల్లాగా రూపొందించవచ్చును. అప్పుడు తెలుగు రాయచూరుజిల్లాలోనూ 7 తాలూకాలుండనే యుండగలవు రాయచూరులోని తెలుగువారు తమ తెలుగువారి దగ్గర చేరగలరు

రాయచూరునగరమున కొన్ని వేల సంఖ్యలో మహమ్మదీయ పోదరులున్నారు. కొన్ని తరాలనుండి వీరందరూ హైద్రాబాదు రాష్ట్రంతో సంబంధం కలిగియున్నారు యీ జాడు వొక్కసారిగా యీజిల్లాను సంయుక్తకర్నాటకమునకే చేర్చియడల ఈ కొన్ని వేల మహమ్మదీయులకూ, ఆశించుచున్నాము

ఇండోచైనా సమస్యపై ఆస్ట్రేలియా కొత్త పథకం

నెహ్రూతో చర్చించనున్నట్లు రిచర్డ్ కేసీ ప్రకటన

కలకత్తా, జూన్ 9: జెనీవాలో జరుగుతున్న ఆసియా శాంతిస్థాపన సమావేశానికి సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలను తాను ప్రధాని నెహ్రూతో చర్చించబోతున్నానని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి కేసీ నేడిక్కడవెల్లడించారు ఈ అంశంపైన తానొక కొత్త పథకాన్ని తీసుకుని వచ్చానని కూడా ఆయన తెలియజేశారు.

మొదట ప్రధాని నెహ్రూతోనూ, ఆ తరవాత ఈడెన్, డెవర్లే డెడెల్ స్మిత్ లతోనూ కొన్ని అంశాలనుతాను చర్చించబోతున్నానని ఆయన వెల్లడించారు.

"స్వతంత్ర (కమ్యూనిస్టేతర) ఆసియా వ్యవహారాల్లో భారత దేశమూ, ప్రధాని నెహ్రూ ప్రముఖపాత్రను ధరించవలసి వున్నది ప్రధాని నెహ్రు ప్రతిష్ఠ ఎంతో గొప్పదిగా ఉంది, ఆగ్నేయాసియాలోనూ, తదితర ప్రాంతాల్లోనూ ఉన్న అనేకదేశాలు ఆయన విధానాన్ని పట్టి తమమార్గాన్ని నిర్ణయించుకోవడం కూడా జరుగుతున్నది

ఇప్పుడు ఇండోచైనా సమస్య క్లిష్టంగా పరిణమించింది జెనీవా సమావేశం ఇంతవరకూ ఎక్కువ సాధించిందిలేదు. ఈ లోపల టోంకింగు రాష్ట్రంలో సైనిక పరిస్థితి మరీ చెడిపోతున్నది. అయితే సంప్రదింపుల ద్వారా పరిష్కారం సాధ్యపడదన్న నిరాశామాత్రం మేము చెందటంలేదు. ఏదిఎట్లాఉన్నా, ఆసియా వ్యవహారాల్లో ఆసియాదేశాల పాలుభూతిని మనం సంపాదించవలసివుంటుంది ఈ విషయంలో ప్రధాని నెహ్రూతో పత్రాలాపలేలను ఈమాట నేను చెపుతున్నది ఆయన్ని ముఖస్తుతి చేయటానికి కాదు" అని కేసీ వివరించారు.

"నెహ్రూతో సంప్రదించిన మీదట ఆ అంశాలను కరాచీలో కూడా చర్చిస్తానని కేసీ తెలియజేశారు

ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థ విషయమై ప్రస్తావిస్తూ, అమెరికా ఇప్పుడు ప్రపంచంలోకల్లా బలిష్ఠదేశం కనుక ఆ ఒప్పందంలో కూడా అమెరికా నాయకత్వం వహిస్తే ఆశ్చర్యపడవలసరంలేదని అన్నారు.

బొగ్గును దోచుకుపోవడానికి యత్నం

మదరాసు, జూన్ 10: బొగ్గు తెస్తున్న పరకబండి బిల్లివాకం అవడి స్టేషన్లమధ్య ఇవాళ ఉదయం ఆగినప్పుడు కొందరు జాన్ని ఎత్తుకు పోవడానికి యత్నించారు పోలీసువచ్చి నుంపులు చెదరగొట్టగా 4 టన్నుల బొగ్గును వదిలి పారిపోయారు.

ఈస్ట్రన్ రైల్వే.

బాలేశ్వరందలి రైల్వే గ్రెయిన్ షాపునకు 2000 మణుగుల బియ్యం దిలివరీ ఖర్చులు లేకుండా సప్లయి చేయుటకు నిర్ణయించిన ఫారములో పేలుకేసిన టెండర్లు కోరబడుచున్నవి. పై బియ్యము సప్లయి 1954 జూలై 25 తేదీతో పూర్తిగావలెను. 16-6-54 తేదీ ఉ॥ 11-30 Kolleలోగా డిస్ట్రిక్టు ట్రాఫిక్ సూపరింటెండెంటు, తూర్పు రైల్వే, బాలేశ్వరు వారికి చేరునట్లు టెండర్లు పంపవలెను

జూనియర్ గ్రెయిన్సు ఇన్‌స్పెక్టరు, తూర్పు రైల్వే బాలేశ్వరు వారివద్ద నుండి ఆఫీసు పనిచేయుదినములలో 15-6-54 వరకు ఫారము 1 టి॥ రు. 1/-వంతున చెల్లించి, పూర్తివివరములుగల టెండరు ఫారములు పొందవచ్చును.

సెంట్ థెరిసా కాలేజి, ఏలూరు పః గోదావరి

జూలై 21-వ తేదీన కాలేజి ప్రారంభింపబడును. రిజిస్ట్రేషన్ ఫీజు రు 8 లతో స్వంత అడ్రెసు గల పోస్టుకవరు పంపిన యెడల ప్రవేశ దరఖాస్తు ఫారములు పంపబడును దిగువ వివరింపబడిన కోర్సులలో విద్య బోధింపబడును.

పార్టు II తెలుగు, హిందీ, పార్టు III ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, సివిక్సు & ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, ఇంగ్లీషు తెలుగు, సంగీతము, హాస్టలు వసతి గలదు.

గొప్ప విడుదల 11-6-54 శుక్రవారం
కోజూ 3 ఆటలు
వెల్లింగ్‌టన్, (మద్రాస్)
"ధార"
అత్యద్భుతమైన
తారాగణం: * షేక్ ముక్తార్ * నిగర్ సుల్తానా * వీరం ప్యారా * ముక్రీ & అప్పారీ
ఉత్తేజకరమైన కథ, కరుణ రస మొలికించు నాటకము.
మహా త్తరకల్పనలు, ప్రేమఘట్టములు, మధురగానములతో కూడిన చిత్రం.



డల్లాసముగా నుండుడు!
మృదువుగా నుండుడు!
సౌఖ్యముగా నుండుడు!
CHARMIS
డల్లాసముగా నుండుడు: స్నానము చేసిన పిమ్మట, శరీరమంతటను చార్మిస్ టాల్కమ్ పౌడర్ అద్దుకొనినయెడల మీదు ఎంతో డల్లాసముగా ఉండుడు.
మృదువుగా నుండుడు: సున్నితమైన భాగముంపై చార్మిస్ టాల్కమ్ పౌడర్ ఎక్కువగా అద్దుకొనినచో, దాని పొర పట్టువలె మృదువుగా నుండి మీ శరీరమును పెనుమబారనీయదు.
సౌఖ్యముగా నుండుడు: స్వల్పవ్యయముతో సౌఖ్యమనుభవించుటకు చార్మిస్ టాల్కమ్ పౌడరును తరుచు వినియోగించుడు.
చార్మిస్
టాల్కమ్ పౌడర్
మనోహరముగా సుఖమునిచ్చు పరిమళముగలది
కాల్గేట్ వారి చార్మిస్ పరిమళ ద్రవ్యములలో ముఖమునకు ఉపయోగించుటకు అన్నివిధములైన శరీరములకును వంధ్యూడుగా తగియుండెడు. సర్వోపయుక్తములగు ప్రసిద్ధమైన క్రీమ్, పౌడరు రెండు గలవు.
CH-TPG/B

శుద్ధమైన కాఫీ
సువాసనగల మంచి
మీరు సులభంగా కొనగల ధరకు!
Stanes
PURE COFFEE
Stanes
స్టేన్స్ ఎఫ్ టి లేబుల్ ప్యూర్ కాఫీ
THE MARK OF THE BEST
శుద్ధమైన కాఫీ కొనడం తెలివితనం అది చక్కని సువాసనగలిగి బలము విచ్చునట్లు స్టేన్స్ ఎఫ్ టి యనును వేల కొలది ప్రజలు స్టేన్స్ ఎఫ్ టి లేబుల్ ప్యూర్ కాఫీకి మొర్చుచున్నారు ఎందుకనగా,దానిలోనుగుణం పూర్తిగా శుద్ధమయి యున్నదని వారికి తెలుసు. ½ పా, 1 పా, 3 పా 7 పా గాలిచొరని టిన్నులలో చిక్కును.
ప్రతియొక్కరు కొనదగు చక్కని కాఫీ!
ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్
కోయంబుత్తూరు, దక్షిణ ఇండియా.
మహబూబ్‌నగరం ఏజెంట్లు మెస్సర్సు ముత్యాల అండ్ సన్సు, జనరల్ మర్చంట్సు
కాకినాడ ఏజెంటు శ్రీకరణం హనుమంతరావు మర్చంటు,తిరుమలరావుపేట,గాంధీనగరం.

హైద్రాబాద్ నగర అభివృద్ధికి కృషి

కార్పరేషన్ నిర్ణయం

హైద్రాబాదు, జూన్ 9: నగరంలోని వివిధ నిర్మాణాలకూ, సౌకర్యాలకూ ఈ ఏడాదిలో ఖర్చుచెయ్యటానికి 10 19 లక్షల రూపాయలను హైద్రాబాదు మునిసిపల్ కార్పరేషన్‌వారు కేటాయించారు దీనితో పాటు కొత్తగా కార్పరేషన్‌లో చేర్చబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ఒక లక్ష రూపాయిలు ప్రత్యేకించారు. కొత్త ప్రాంతాలకు 1952-53 సంవత్సరపన్నులలో పగం రిబేటు ఇవ్వటానికి మంజూరు చేశారు. పబ్లిక్ వర్క్సుకు 17 లక్షలు ఖర్చుచేయదలచింది ఈ సొమ్ముతో సిమెంటురోడ్లు, ఆటస్థలాలు, తదితర ప్రజోపయోగకరమైన పనులు చేపట్టుటకు సంకల్పించారు.

తొమ్మిదిలక్షల రూపాయల విలువగల పనులను అప్పుడే ప్రారంభించటం జరిగింది. అన్ని నియోజకవర్గాలలో సొమ్ము సమానంగా పంచబడింది (స్వ. వి)

దుగ్గిరాల ఉప ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థికే హరిజన క్రైస్తవుల ఓట్లు

గుంటూరు, జూన్ 8: మొన్న మధ్యాహ్నం యల్ వి. ఆర్. & పన్నుక్లబ్బులో శ్రీ టి యస్. పేలసుగారి అధ్యక్షతన జరిగిన ఆంధ్రరాష్ట్ర క్రిస్టియన్ ఫెడరేషన్ యొక్క అత్యవసర సమావేశంలో 30-5 54 తేదీన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుకమిటి అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆంధ్ర రాష్ట్ర క్రిస్టియన్ ఫెడరేషను అధ్యక్షులకు వ్రాసినజాబు చర్చించి, ఆసమ్మటి దుగ్గిరాల అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని బలపరచుటకు తీర్మానించారు.

ఈ జాబులవలన, క్రైస్తవుల బలము ఎన్నికలలో ఎంతప్రబలంగా యున్నదో గుర్తింపబడుట పంతోషించతగిన విషయమని అభిప్రాయపడ్డారు. "హరిజన క్రైస్తవులపట్ల కాంగ్రెసు ప్రభుత్వములు ప్రదర్శించు వైఖరిపట్ల తాము ఆందోళనము చెందుతున్నప్పటికీ యిదివరలో చేసిన జాగ్రావములనుబట్టి దుగ్గిరాల ఉపయెన్నికలలో కాంగ్రెసుపార్టీ అభ్యర్థినే బలపరుచుటకు తీర్మానించారు ఆనియోజకవర్గములోని ఓటర్లందరూ కాంగ్రెసు అభ్యర్థినే బలపరచవలసిందిగా విజ్ఞప్తిచేశారు (స్వ వి)

కీ॥ శే॥ ఇనుగంటి వెంకట్రామారావుగారు

రాజమండ్రి, జూన్ 7: అన్నవరం దేవస్థానం ధర్మకర్త శ్రీ ఇనుగంటి వెంకట్రామారావుగారు యీ నెల 5 వ తేదీన సామర్లకోటలో హృద్రోగంవల్ల ఆకస్మికంగా మరణించారు. వీరి ధర్మకర్తృత్వంలో అన్నవరం దేవస్థానం చాలా అభివృద్ధిలోకి వచ్చింది

పోలో ఆటలో అందెవేసినచేయి. ఇండియాలో జరిగిన పెద్ద టోర్నమెంట్లలో, [illegible] పాల్గొని, [illegible] కూడా.

మడకశిరలో జాతీయ విస్తరణస్కీము

రాష్ట్ర అభివృద్ధిశాఖ కమీషనర్ పరిశీలన

మడకశిర, జూన్ 8 ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కమీషనరు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారునగు శ్రీ బి. నటరాజన్‌గారు ఉదకమండలమునుండి యీ నెల 2వ తేదీ ఉదయం యిక్కడికి వచ్చారు. రహదారి బంగళాదగ్గర పబ్లిక్ కలెక్టరు జిల్లా ప్లానింగు అధికారి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు మొదలగువారు స్వాగత మిచ్చారు

మడకశిరా బ్లాకులో జాతీయ విస్తరణ ప్రణాళికను అమలుపరచుటకు గల సాధక బాధకములగూర్చి పై అధికారులతో చర్చించి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు యీ సంవత్సరములో జరగవలసిన పనులనుగూర్చి సమర్పించినదేదికను చాలమట్టుకు అంగీకరించారు తరువాత ఉన్నత పాఠశాల భవనములో జరిగిన వివిధ శాఖాధికారుల సమావేశమునకు హాజరై జాతీయ విస్తరణప్రణాళికను జయప్రదము చేయవలసిన బాధ్యత అందరిపై గలదని హెచ్చరించారు

సాయంకాలము మెళవాయి గ్రామమునకువెళ్లి పశువులకుంట పునర్నిర్మాణపు పనికి ప్రారంభోత్సవము చేశారు. ఈపనికి అగుఖర్చులో సగము భరించుటకు అంగీకరించిన గ్రామము ప్రజలను అభినందించారు. ఆటల పోటీలలో గెలిచిన బాలబాలికలకు, హరిజన భజనబృందానికి శ్రీమతి నటరాజన్‌గారు బహుమతులు పంచిపెట్టారు తరువాత రంగారెడ్డిగారి ఆదర్శ వ్యవసాయ కేంద్రమును దర్శించి అందులోని కోళ్లపరిశ్రమ వనమహోత్సవమునకుగాను సిద్ధపరచిన సుమారు వివిధ రకములైన5000 మొక్కలను చూచి కొనియాడారు.

రాత్రి తాలూకా సేవాసమితివారు ఒక విజ్ఞప్తిని సమర్పిస్తూ వ్యవసాయ బావుల త్రివ్వకమునకు, మడకశిరాలో పశువుల ఆస్పత్రి స్థాపనకు, కేంద్ర గ్రంథాలయ ప్రారంభమునకు విద్యుచ్ఛక్తి సరఫరాకు, తాలూకా సేవా సమితివారి భవన నిర్మాణమునకు సహాయం చేయవలసినదిగా కోరినారు తాతాకా సేవా సమితివారు ఆ రాత్రిందు యిచ్చారు. మరునాడు ఉదయం కమీషనరుగారు అనంతపురం వెళ్లిరి. (స్వ. వి)

లారీ ప్రమాదంలో ఒకరి మరణం

మదనపల్లి, జూన్ 9 నేడు రాత్రి పుంగనూరు తాలూకా కొంగనబ్లూరు గ్రామవాసి 60 సంవత్సరాల వయస్సుగల వెంకప్ప అనే ఆయన ఆయన కుమార్తె ఈ పట్టణంలోని అవెన్యూ రోడ్డు మీద వెళుతూండగా ఒక లారీ వెంకప్ప మీదుగా వెళ్లగా ఆయన వెంటనే మరణించాడు. మోటారులారీ డ్రైవరును పోలీసువారు అరెస్టుచేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు. తన కుమారుని పెండ్లికిగాను వెంకప్ప కుమార్తెను తన ఇరటకి తీసుకు వస్తూండగా ఈ ప్రమాదం సంభవించింది.

హైద్రాబాదు టీములలో పాల్గొన్నారు.

తుంగభద్ర ఎగువకాల్వ

తక్షణమే నిర్మించాలని విజ్ఞప్తి

అనంతపురం, జూన్ 8. ఈనెల 5, 6 తేదీలలో జరిగిన ఈ జిల్లా కమ్యూనిస్టుకమిటీ సమావేశంలో, తుంగభద్ర ఎగువకాల్వ గండికోట మొదలుగల ప్రాజెక్టులు వెంటనే నిర్మించి రాయలసీమను కాశ్వతంగా కాపాడుకుండుటకు తగు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు గుర్తిస్తున్నారని యింకా విలంబన జరిగితే పశిందరసీ తీర్మానంలో హెచ్చరించారు

బంజరు భూములను భూమిలేని పేదలకు పంచిపెట్టాలని ఆంధ్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం ఇంతవరకూ అమలు జరుపనందుకు అసమ్మతి తెలుపుతూ ముదిగారి వర్షబుతువు వచ్చినది గనుక వెంటనే బంజరుభూములను పంచిపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

అనంతపురం జిల్లా కోర్కుకు ప్రభుత్వం ధనసహాయ

హైద్రాబాదు, విజయవాడ & మద్రాసు స్వాగతం

కవిరాజ్ పండిత దుర్గాదత్తశర్మ' వైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాత పవరత్నకల్ప' ఇచ్చిపెట్టినవారు ఇండియా లో ముఖ్యపట్నాలకు ప్రతినెలవెళ్లెదరు

సంప్రదింపుప్రదేశాలు, గంటలు

జాన్ మహల్ హోటల్, 88, అప్పుపద్దు వీధి, పికిందరాబాదు. ఫోన్: 7474 ప్రతినెల 10 మధ్యాహ్నం, 11 తేదీలు

పెర్కం హోటల్, మహతి బిల్డింగ్, గాంధీ నగర్, విజయవాడ-2. ఫోన్: 288 ప్రతినెల 12, 13 తేదీలు.

అంబాసిడర్ హోటల్, 151, మౌంట్ రోడ్డు, మద్రాసు-2. ఫోన్: 88923 ప్రతినెల 14, 15 తేదీలు.

ఉ॥ 7-30 నుండి మ॥ 12.30 వరకు సా॥ 4-0 నుండి రా॥ 7.30 వరకు, వారిని స్వయముగా కలుసుకొని వైద్య సలహాపొందుడు.

కార్యక్రమం తు, వ తప్పకుండుటకై విమానములో ప్రయాణము చేయుదురు

"నవరత్న కల్ప" వాడండి

నవరత్నములు, రత్నములు, ముత్యములు, పగడములు, పచ్చలు. గోమేధికము. నీలము, నీలమణి, వగైరా తొమ్మిది విలువగల రాళ్లు గలవిది

గుండె జబ్బులకు	పిచ్చికి
పరమాల బలహీనతకు	అతిమూత్రమునకు
అజీర్ణ వ్యాధులకు	మూర్ఛకు
రక్తవిషములకు	మొలలు, ఉబ్బసం

శాశ్వతముగా పోవుటకు వాడండి ఆరోగ్యమును చేకూర్చుటానికి దీని కిదియే సాటి

ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, సేలం, కాలికట్టు. కొట్టాయం, క్విలా, & ఎర్నాకులం క్యాంపుల అడ్రసులకు, ఇతర వివరములకు వ్రాయండి.

The Manager, NAVRATNA KALPA PHARMACY Jullundur City (India) Grams 'Navratna' Phone 401.

పేటెంట్లు కావలెను

ఉన్నివలె నుండు రేయన్ కాలువలు విక్రయింప పేటెంట్లు కావలెను కాంపిల్సు ఉచితము Bhushan Vijaya Textiles, Ludhiana. (Paunjab)

PERRY DAVIS'

పెయిన్ కిల్లర్

జలుపు నరాలపరి మీ ఎముకలనుండి ఉత్పత్తియగు నొప్పిని "పెయిన్ కిల్లర్" సుసక్రమంగా నివారించిన అట్టి బలమిచ్చిన పూర్తిగ పోగొట్టును.

తలనొప్పి, పేడుల్ల, కరుపులోని నొప్పి, నంజ్ల నొప్పి మొదలగు నొప్పులకు

PERRY DAVIS' PAINKILLER

ఒక బాటిలు ఏ మంచి దుకాణంలో నైన కొనుడి

పట్టువలె మెత్తగా వాయుటకు షేవింగ్ క్విక్‌రిలీఫ్ సౌందర్యపోషక సిరాలు

కుష్ఠు * బొల్లి

వగైరా మేహపుచ్చలు, సెగ, గజాలు వ్యాధులకు, గ్యారంటీచికిత్స, కాయిట లాసుఉచితం. సలహాకు జి వి రెడ్డి&కో. (రిజిస్టర్డు) "భాస్కర క్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

గనోక్వెల్

అన్ని సెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

క్రీడారంగం

ఐక్యరాజ్యసమితికి టెన్సింగ్ బహుమానం

న్యూఢిల్లీ, జూన్ 9: ఎవరెస్ట్ విజేత టెన్సింగ్ శాల్కే ఐక్యరాజ్యసమితికి కొండలనాక్కెందుకు ఉపయోగించే గొడ్డలిని బహూకరించాడు. ఇది ప్రపంచ మూడో సైనికులసంస్థ ప్రతినిధి ద్వారా నేడు సమితి కార్యదర్శికి అందజేయబడ్డది

ఇంగ్లండ్-పాకిస్థాన్ మొదటి టెస్టు

లండన్, జూన్ 10: నేటి ఉదయం యిక్కడ ప్రారంభంకానున్న పాకిస్థాన్-ఇంగ్లండ్ మొదటి టెస్ట్ క్రికెట్ పోటీలో పాకిస్థాన్ జట్టు ఈ విధంగా ఉన్నది.

అబ్దుల్ హఫీజ్ కర్దార్ (కాప్టెన్) ఫజల్ మహమూద్, ఇంతియాజ్ అహమద్, మష్తాక్ అహ్మద్, హనీఫ్ మహమ్మద్, ఖాన్‌మహమ్మద్, అలీముద్దీన్, వకర్ హసన్, మహబూబ్‌ఉద్దీన్, జాల్ ఫికర్ అహమద్, ఖలీద్ వకర్, ఖలీద్ హసన్ (12 వ వాడు).

రేడియో

శనివారం, జూన్ 12

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగువా॥ 7-15 మద్రాసు విశేష 8 ఆంగ్ల వా॥ 1 విశేష 1-30 ఎ॥ విశేష 1-40 హిందీ వా॥ 1-50 తెలుగు వా॥ 4 వనితావాణి 5-30 శోభ్యుల విశ్వవాదం 6 ఉభయభాషలలోపరి 6-15 ప్రాంతీయ వా॥ 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం 7 తెలుగు వా॥ 7-15 విరిబోణి రూపకం 7-30 కల్పలత 8 శోభ్యుల విశ్వవాదం 8-30 సి. కె. సరోజ 9 ఆంగ్ల వా॥ 9-15 రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలు (ప్రసంగం) 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం కాశ్మీర్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ జానపద గీతాలు (ఢిల్లీ) 11 ప్రసారసమాప్తి

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగువా॥ 7-15 తమిళ వా॥ 7-80 టి. కె. గోవిందరావు 8 ఆంగ్ల వా॥ మ॥ 1 మహిళామండలి 1-30 గీతమంజరి 1-40 హిందీ వా॥ 1-50 (రి) 2 తమిళ వా॥ 2-10 విశేష 2-15 సరస్వతీ రామమూర్తి 2-45 గానమంజరి

సా॥ 4 విశేష 5-30 లలితాభాయ్ రామన్న వీణ 6 ఆంగ్ల వా॥ 6-15 తమిళ వా॥ 6-25 కె. ఎస్. రాజం, కమలం 7 రామబాణం 7-15 తమిళ వా॥ 7-80 ప్రసంగం (త) 7-45 జంత్రసమ్మేళనం కె ఎస్. కె. వసంత కోకిలం (రి) 8-15 ఎస్. రంగరాజన్ 9 ఆంగ్ల వా॥ 9-15 రాజం పుష్పవనం 10 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసారసమాప్తి

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగు వా॥ 7-15 ఉదయగానము 7-80 బాలానందం (విశ్వహిత) శ్యామపతి కాశేశ్వరి 8 ఎ॥ విశే॥ మ॥ 1 గీతమాలిక 1-30 ఆంగ్ల వా॥ 1-40 (రి) 1-50 తెలుగు వా॥ 2 వీణ 2-15 పిల్లలకు (త).

సా॥ 4 పిల్లలకు (ఆం) 4-30 పాశ్చాత్య సంగీతం 5-30 ఎ॥ విశే॥ 6-15 ప్రాంతీయ వా॥ 6-25 ఎస్. రాజేశ్వరరావు 6-30 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా॥ 7-15 విరిబోణి 7-30 కొన్ని పద్యములు, తత్వపరిశీలన. తంత్రము (ప్రసంగం) ఎ॥ ఆర్ పొన్నుస్వామి. 7-45 ఎ॥ విశే॥ 8 తిరుచిరిలె 8-30 ఎ॥ విశే॥ 9-15 విజయవాడ విశే॥ 9-30 ఢిల్లీరిలే 11 ప్రసారసమాప్తి.

హైద్రాబాద్

ఉ॥ 6-55 సుప్రభాత్ 7 తెలుగు వా॥ 7-15 ఎస్ ఎల్. ఎన్. శాస్త్రి, సుబ్రహ్మణ్యస్వామి, (త) 7-45 భజన్ 8 ఆంగ్ల వా॥ 8-15 హిందీ వా॥ 8-30 ఖవాలీ 8-45 గీత్.

మ॥ 12-30 (రి) 12-50 మరాఠీ వా॥ 1 పాలిత్రి జగదీశన్, 1-30 రాగోదయ (త) 1-50 తెలుగు వా॥

సా॥ 5-30 గీతావళి 5-45 భజన గోష్ఠి 6 కన్నడ కార్యక్రమం 6-30 చెల్లం అయ్యంగార్ 6-40 స్థానిక ప్రకటనలు 6-45 రేడియో సైన్ బిరిత (వాక్చిత్రము) అంధభిక్షువు (పద్యకథనం) విశ్వవాద రచన. 7 తెలుగు వా॥ 7-15 గ్రామసీమ 7-35 కన్నడ వా॥ 8 బెర్ట్రాండ్ రసెల్ (బి. బి. సి) 8-15 ఖవాలీ 8-30 గీత్ 8-45 ఖవాలీ 9 ఆంగ్ల వా॥ 9-15 ఉర్దూ వా॥ 9-30 ఢిల్లీరిలే 11 ప్రసారసమాప్తి.

భిక్షుకసమస్య

మదరాసు, జూన్ 8: మద్రాసులో భిక్షుక సమస్య నివారించడానికి బస్సులలో హుండీలను పెట్టాలని కమిషనరు సూచించగా బస్సులకంటె బస్సులు ఆగే ముఖ్యమైనచోట్ల ఈ పెట్టెలు పెడితే మంచిదని మద్రాసుప్రభుత్వం వారు సూచించారు. దాని కాధ్యక్షత కాశ్మీరు శాసనసభ్యుడు అన్నారు.

నందికొండ ప్రాజెక్టు

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారి హెచ్చరిక

పత్తేనపల్లి, జూన్ 7: శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిట్లు వ్రాస్తున్నారు:

కృష్ణనీటిని దక్షిణాదికి తరలించే పథకాన్ని ఆంధ్ర ప్రజానీకం ఐక్యకంఠంతో ప్రతిఘటించింది, ఆంధ్రరాష్ట్రాన్ని సాధించింది అనేక సాక్షులతో ఆపిన రిపోర్టును ఆంధ్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సంజీవరెడ్డి గారిద్వారా కేంద్ర ప్లానింగుకమీషనుకు ఏప్రిల్ 8 వ అందచేయించుకోగలిగాం. ఈనాడది కేంద్ర పరిశీలనలో వుందని త్వరలో నందికొండ ప్రాజక్టు వస్తుందని ప్రజలు పుంఖాను పుంఖాలు తున్నారు.

ప్రజల ఆశలు ఈ విధంగా వుంటే పరిస్థితులు మరోవిధంగా కన్పిస్తున్నవి. ఆంధ్ర హైద్రాబాదు ప్రభుత్వాలు నందికొండ ప్రాజక్టుకు సంబంధించిన తమ సంయుక్త నివేదికను కేంద్రప్రభుత్వానికి అందజేసిన తర్వాత ఆంధ్ర పార్లమెంటు సభ్యులు కువ్వార్ సేన్ను కలిస్తే ప్రాజక్టు పరిశీలన త్వరలో పూర్తిచేస్తామని తమ వైనాయాత్రివల్ల ఏమాత్రం అదనంగా ఆలస్యం కాజాలదని చెప్పారు. అటుతర్వాత ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖునుకలిస్తే ఇప్పటికే చాలా ప్రాజక్టులు తీసికొన్నామని, అనుకున్న దానికన్న ప్రతి ప్రాజక్టుకు అదనంగా అధికంగా వ్యయం అవుతున్నదని, అసలు యే ప్రాజక్టుకు ఎంతి అవుతుందో తేలకుండా వుందని అన్నింటికన్నా అసలు ఆంధ్ర ప్రభుత్వం యే ప్రాజక్టును ప్రారంభించాలో యింతవరకు తెలియజేయనే లేదని మీ ప్రభుత్వం యేమీ తేల్చకపోతే మేమేమి చేయగలమని అన్నారని తెలుస్తున్నది.

ఇదివరలో కర్నూలు సమావేశంలో అడిగినపుడు శ్రీ సంజీవరెడ్డిగారు 490 అడుగులఎత్తు విషయంలో ఆంధ్రప్రభుత్వం అంగీకరించిందని, త్వరలో నిశ్చితమైన పంపుతామన్నారు. వాల్తేరు సమావేశంలో తమకై తానే కేంద్రప్రభుత్వానికి రిపోర్టు అందించామని, తమను ఈ ప్రాజక్టు విషయంలో అనుమానించవలసినపనిలేదని, తాముకూడా చాలా పట్టుదలగానే వున్నామని, ఇక అంతా కేంద్రప్రభుత్వందే నన్నట్లు అభిప్రాయంకలిగించారు నిజమేననుకున్నాం.

అంతేకాకుండా, వాల్తేరులో తుంగభద్ర ఎగువకాల్వవిషయం ప్రస్తావనవచ్చినపుడు అందరూ అంగీకరిస్తే ఆంధ్రశాసనసభ తీర్మానం భేదామని వుందన్నారు. అందును ప్రతిపక్షం కూడా అంగీకరించింది. అందుపై 25-5-54 అనధికార తీర్మానంచర్చను అజాండాగా యిచ్చారు. ఆ తీర్మానంలో తుంగభద్ర ఎగువ కాల్వ ప్రణాళికకు ప్రథమ పంచవర్షప్రణాళికలో ప్రధానస్థానం యివ్వవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని ప్లానింగుకమిషన్ను ఆంధ్ర ప్రభుత్వం కోరవలెనని సూచింపబడింది అందుకనే నందికొండ ప్రాజక్టుకు, తుంగభద్ర ఎగువ కాలవకు ప్రథమపంచవర్షప్రణాళికలో ప్రధాన స్థానం యివ్వవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని ప్లానింగు కమిషన్ను ఆంధ్రప్రభుత్వంద్వారా కోరుచున్నామని నందికొండ దక్షిణ కాల్వ 25000 క్యూసెక్కులతోనూ, తుంగభద్ర కాల్వ 4000 పనిక్కులు బలంతోనూ త్రివ్వవలసిందిగానూ సూచించడమైనది. ఆతీర్మాన చర్చ జరగవలసిన సాయంత్రం శాసనసభా సమావేశము లేకుండాపోయింది. కారణం ఎవరికీ బోధపడలేదు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖు ఈనెల 8 వ తేదీ కర్నూలు వచ్చారు. వారినికలిసి ఆంధ్ర శాసనసభ్యులకొందరు విజ్ఞాపన సమర్పించారు అందుపై మాట్లాడుతూ "ఆర్థిక పరిస్థితులదృష్ట్యా యే ప్రాజక్టు ఆపకు ప్రాధాన్యం యివ్వడం అనేది రాష్ట్ర ప్రభుత్వం సూచించవలసివచ్చింది అంతేకాదు నందికొండ ప్రాజక్టుకు కావాలసినంత పులిచింతలప్రాజెక్టును వదలుకోవలసివస్తుంది' అనికూడా అన్నారు. గుంటూరు, కృష్ణ నెల్లూరుజిల్లాల ప్రజానీకం 1952 నుండి నందికొండ ప్రాజక్టుకు ముందు ప్రాధాన్యమిచ్చి ప్రారంభించవలెనని, రెండవదిపాగా పులిచింతలప్రాజక్టు తీసికోవలెనని కోరినపంగతి అందరికీ తెలిసిందే ఖోస్లాకమిటీకూడా ప్రథమతః నందికొండ ప్రాజక్టు పడిఎడుమకాల్వతో ప్రారంభించవలెనని, దానితోపాటు టి. బి. కాలాలు విస్తృతపరచవలెనని, పోతులేరువద్దకూడా డాముపంగతి ఆలోచించుమని, ఆ తర్వాత సిద్ధేశ్వరంఅనీ, ఆఖరుకు పులిచింతలజరపమని చెప్పింది. కాని ఇంతవరకు పులిచింతలను ముందు తీసికోవలసిందిగా ఎవరు కోరారో తెలియదు. ఈనాడు దేశముఖు పులిచింతల నందికొండపై పదులుకోవలెనడం, మీ రాష్ట్రప్రభుత్వం ఫలానా ప్రాజక్టు అని తేల్చలేదనడం గమనించి తర్వాత శ్రీ సంజీవరెడ్డిగారు ఏప్రిల్ 8 వ తేదీన కేంద్రప్రభుత్వానికి సమర్పించింది నందికొండప్రాజక్టుకు సంబంధించిన రిపోర్టేగాని శిథార్థ్ కాదని, తుంగభద్ర ఎగువకాల్వతో బాటు నందికొండనుగూడా కలిపి శిథార్థ్ చేయడం యిష్టంలేక పోయిందని అందుకే ఆరోజు తీర్మానం చర్చకు రానీయలేదని తెలుస్తున్నది. కొందరు మిత్రులు నేడుపంపిన సమాచారబట్టనే ఆ తీర్మాన చర్చ జరగకపోయిందనుకుంటా పోయిందనుకుంటా ఇంతకు అర్థము అంతర్థాము ఉందని ఊహించలేక పోయాను.

హైదరాబాదు ఆంధ్ర ప్రభుత్వాలు పంపింది రిపోర్టేగాని శిథార్థ్ కానందునసే నిన్న మొన్న హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ప్రసంగిస్తూ మరాఠ్వాడాలో పూర్తవడికి, తెలంగాణాలో నందికొండ పద్ధ కృష్ణానదికి ప్రాజక్టులు పంచవర్ష ప్రణాళికలో నిర్మించవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని కోరాం అని చెప్పారు ఆ వాడు పంపింది సంయుక్త నివేదికయే గాని సంయుక్త ప్రభుత్వాల రికమండేషను కాదని తేలి పోతున్నది.

అంటే నందికొండ ప్రాజక్టుపై ఆంధ్రప్రభుత్వం ఇంతవరకు ఇదమిద్దమని కేంద్రప్రభుత్వానికి వ్రాయలేదనేది స్పష్టం. ఈనాడు అందరు కలిసి యాందోళనచేసి ఆంధ్రప్రభుత్వం కేంద్రానికి వెంటనే నందికొండ ప్రాజక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలెనని, చేర్చి వెంటనే ఈ గడువులోగా ప్రారంభించాలెనని వ్రాసేటట్లు చూడాలి. వ్రాయించి బోధించుకోవాలి. ఈ నందికొండ ప్రాజెక్టు సమస్య ఆంధ్ర ప్రజలమనుగడను, ఆంధ్ర రాజకీయపార్టీల మనుగడకు అవసరం. అందుకు తగిన ఆందోళన చేయాలి.

ఈ వాడు నందికొండ ప్రాజక్టు 590 అడుగులతో నిర్మించుటకు అవసరమగు పునాదులతో నిర్మించవలెనని ఆంధ్ర హైదరాబాదు ప్రభుత్వాలు సిఫారసు చేసిన మాట మాత్రం యథార్థం అయితే అపునాదులపై ఎంతఎత్తున డాముకట్టవలెనటలో రెండు ప్రభుత్వాలు రెండు అభిప్రాయాలు వెలిబుచ్చినవి. ఈ విషయంలో ఎన్నో వివాదాలు వచ్చినవి డాము స్థలమే మూర్చాలనేంత వరకు వచ్చిందికాని చివరకు అంగీకారంవచ్చింది. కాని పులిచింతల తీసికోవడం అవసరమని కూడా ఆంధ్రప్రభుత్వం సూచించినట్లూ, ఇదివరకే ఈ నిశ్చితతోబాటు వారాలరని అపుడే తెలిసింది. అది ఈ వాడు శ్రీ దేశముఖ్ ప్రకటనతో ధృవపడింది అందువలన ఖచ్చితమయిన అభిప్రాయం తెలియజేయలేదని దేశముఖు అన్నారు

ఆంధ్రులం కృష్ణకీరువైపులా ప్రాదేశికంగా వుండే, ఆంధ్రరాష్ట్రం సాధించుకొన్నాము. విశాలాంధ్రం రావందు వ ఒక ప్రాజక్టును వెంటనే అందరికీ వుపయోగించే దానిని కేంద్రప్రభుత్వం చే అంగీకరింప చేసుకో లేకపోయాం. నందికొండప్రాజెక్టునిర్మాణానికి హైదరాబాదు ప్రభుత్వం, తెలంగాణా ప్రజలు తీవ్రాందోళన కేంద్రం పై చేయాలి.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖు ఆంధ్రదేశంలో ఈ నెలలో పర్యటస్తున్నారు. గుంటూరు ఈ జూన్ 26వ తేదీ శనివారం వస్తున్నారు. అందువలన ఈ నందికొండ విషయంలో ఖోస్లాకమిటీ వారికి విన్నవించిన విధంగా గుంటూరులో ఈ నెల 26 శనివారం విజ్ఞప్తులు మహజరులు ప్రజలు తండోపతండాలుగా వచ్చి సమర్పించుకొని ఆంధ్రప్రజాభిప్రాయాన్ని ఏకకంఠంతో కేంద్రానికి వినిపించుకోవాలి. నందికొండ సాధించుకోవాలి. అందరూ వేలాదిగా రావాలి.

భూదాన క్రతువుకు 5 వేల ఎకరాల దానం

పుంగనూరు సంస్థానాధీశుని విశేష దానం

నిజదళోలు, జూన్ 8: చిత్తూరు జిల్లా పుంగనూరు సంస్థానాధీశులు అలువలపల్లి రేంజిలో తమ యధీనములో నున్న ఏరియాలో తనకు హక్కుగల 5000 ఎకరములు విస్తీర్ణము గల భూమిని యీనెల 2 వ తేదీన పూజ్య వినోబాజీ నడుపుచున్న భూదాన యజ్ఞమునకు దానమిచ్చారని శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు వ్రాస్తున్నారు.

పెదకళ్లేపల్లిలో సంగీతోత్సవాలు

పెదకళ్లేపల్లి, జూన్ 8: ఈనెల 11, 12, 13, 14 తేదీలలో యీగ్రామమున (కృష్ణాజిల్లా) సంగీత సారస్వతి యుత్సవములు జరుగును ఆసందర్భము నకు శ్రీ సంగీత విద్వాంసులు సుస్వర దక్షిణామూర్తి పూజ్య శ్రీ పేటూరి ప్రభాకర శాస్త్రి గారల వర్ధంతోత్సవములు జరుపబడును.

'అంధ' పట్టభద్రులు

హైద్రాబాదు, జూన్ 9: నిజాం కళాశాలకు చెందిన అబ్రహామ్ లింకన్ యూనివర్సిటీ కళాశాలకు చెందిన సయ్యద్ హుస్సేన్‌లను ఇద్దరు "అంధ" విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయ బి ఏ. డిగ్రీ పరీక్షలో కృతార్థులైనారు హైద్రాబాద్ రాష్ట్రంలో తొలిసారిగా పట్టభద్రులైన 'అంధ' విద్యార్థులు వీరే యూనివర్సిటీలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను కొనసాగించ వారు తలపోస్తున్నారు (స్వ వి)

పంటల పోటీలకు ఉమ్మడి బహుమతులు

ఒకగ్రామానికి 5 వేలు రొక్కం ఇవ్వటానికి కేంద్రపథకం

(స్వకీయ విలేఖరి)

హైద్రాబాదు, జూన్ 9: ప్రతి రాష్ట్రంలో పంటలపోటీలకు ఎక్కువ మందిని ఆకర్షించగల ఒక తహసీల్‌కు "గ్రామ ఉమ్మడి బహుమతులు" ఇవ్వటానికి ఉద్దేశించబడిన ప్రణాళిక ను కేంద్రం మంజూరుచేసింది.

మంచి అధికారులకూ, ప్రతిరాష్ట్రములోని మూడు జిల్లాఅధికారులకూ రెండు రూపాయల బహుమతి ఇవ్వబడుతుంది.

ఈవిషయంలో హైద్రాబాదు పిటిఐ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు

ప్రతిరాష్ట్రంలోని ఒక ఉత్తమతరగతి గ్రామానికి రెండు రూపాయల రొక్కంరూపంలో ఈబహుమతి ఇవ్వబడుతుంది. ప్రతిరాష్ట్రంలోని రెండు తహసీల్ ఉద్యోగులకూ రెండు పతకాలు, జిలా అధికారులకు మూడుపతకాలు ఇవ్వబడతాయి.

రాష్ట్రంలో పంటలపోటీల పక్షం ప్రతిజిల్లాలో ఈనెల, ఆగస్టు నెలల మధ్య ఎప్పుడో ఒకప్పుడు జరపబడుతుంది.

తెలంగాణా కాంగ్రెస్ వాదుల తీర్మానం

రావి నారాయణ రెడ్డిగారి వ్యాఖ్య

హైద్రాబాదు, జూన్ 9 హైద్రాబాదు ప్రదేశ్‌కాంగ్రెసు తెలంగాణా ప్రతినిధుల సమావేశంలో హెచ్చుమంది రెండు తెలుగుమాట్లాడే రాష్ట్రాలు కావాలని నిర్ణయించటంపై తెలంగాణా ఆంధ్ర మహాసభ అధ్యక్షు ప్రధానకార్యదర్శులు బద్దెం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డిగారలు ఇవాళ ఒక ప్రకటనచేస్తూ హైద్రాబాదు విభజన జరగకుండా చెయ్యటానికీ, విశాలాంధ్ర, సంయుక్త మహారాష్ట్రీ, ఐక్య కర్ణాటకరాష్ట్రాల నిర్మాణానికి దెబ్బకొట్టటానికీ ఈ తీర్మానం ఉద్దేశించబడిందని వ్యాఖ్యానించారు.

తెలంగాణా కాంగ్రెసు నాయకులు విశాలాంధ్ర ప్రజాఉద్యమాన్ని చూచి భయపడ్డారనీ, ఈప్రతినిధుల నిర్ణయం, పెక్కుమంది కాంగ్రెసువాదుల అభిప్రాయాన్ని వ్యక్తపరచదన్నారు. పర్కారు జిల్లాలవారి ఆధిపత్యం పెరగగలదనే భ్రమను కలిగించటం జరిగిందనీ, తెలంగాణా కాంగ్రెసువాదులు రాష్ట్రవిభజనకు తమ శక్తులన్నీ కేంద్రీకరించి, భాషారాష్ట్రాల నిర్మాణానికి దోహదం చేసి, ఆంధ్రసమైక్యతా విచ్ఛిన్నానికి జరిగేకుట్రను భగ్నం చెయ్యాలనీ తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. (స్వ వి)

"ఈద్ ముబారక్"

భూరిభూదానం

హైద్రాబాదు, జూన్ 9: హైద్రాబాదు భూదాన్ సమితి కన్వీనర్ శ్రీ ఉమ్మెత్తల శేషయ్యరావుగారు 8 వ తేదీన మరి ఒక ముస్లిం మిత్రుని "ఈద్ ముబారక్" అని అభినందించిన ఫలితంగా 250 ఎకరాల దానం లభించిందని తెలియజేయబడింది.

కొత్తగూడెం వెడుతూఉండగా శేషయ్యరావుగారు మహమ్మద్ ఖాసింగారిని కలవటంజరిగి, వెంటనే దానం చేసినట్లు కనిపిస్తోంది.

Edited, Printed & Published by Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St. Madras

నిర్మాణ కార్యక్రమ శిక్షణ

ఆంధ్రలో మూడు కేంద్రాలు

ఆలమూరు, జూన్ 8: నిర్మాణ కార్యక్రమము, సాంఘికసేవ, కాయకష్టము వగైరాలలో యువతీ యువకులకు తర్ఫీదు యిచ్చేందుకు, భారత విద్యామంత్రిత్వశాఖవారు నియమించిన ఉపసంఘ సూచన ప్రకారం, శిక్షణ కేంద్రాలు నడుపుటకు నిర్ణయించబడిందని అ ప్ర కా ర ం ఆంధ్రలో ఆలమూరు గుంతకల్లు తాడేపల్లిగూడెంలలో ఆగస్టు 15 నుంచి సెప్టెంబరు నెలాఖరువరకూ యీ కేంద్రాలు నిర్వహించబడునని, శ్రీ వరసింహేశ్వర సత్యనారాయణగారు వ్రాస్తున్నారు విద్యార్థులకువచ్చే ఏప్రిల్, మే, జూన్ నెలలో శిక్షణ కేంద్రాలు యేర్పాటు చేయబడుతవి ఈ శిక్షణాలయాలలో తర్ఫీదుపొందినోరువారు - ఆలమూరుకేంద్రం శ్రీ ఉప్పిల్ల లక్ష్మీనారాయణ, పంచాయతీబోర్డు అధ్యక్షులు ఆలమూరు (తూర్పుగోదావరిజిల్లా)కు, గుంతకల్లుకేంద్రం ఆర్. సుల్తాన్‌కన్వీనరు భారతసేవక్ సమాజ్ గుంతకల్లు (అనంతపురం జిల్లా) కు తాడేపల్లిగూడెం కేంద్రం శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణ కన్వీనర్ భారత సేవక్ సమాజ్ పిప్పలయ పెంటపాడు (పశ్చిమ గోదావరి) చిరునామాలకు దరఖాస్తులు పంపవలెను మరి మూడు కేంద్రములు సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 15 వరకూ విశాఖపట్నం విజయవాడ కడపజిల్లాలో మరొకచోట నిర్వహింపబడును 1955 ఏప్రిల్ నెలలో యువతులకు ప్రత్యేకంగా రాజమండ్రిలో శిక్షణ కేంద్రం నిర్వహింప బడుతుంది. విద్యార్థులకు 5వ ఏప్రిల్‌లో కాకినాడలో శిక్షణ కేంద్రం నిర్వహింప బడును.

తాడేపల్లిగూడెంలో ధాన్యం బియ్యం ధరలు

తాడేపల్లిగూడెం, జూన్ 9: ఈవేళ యిక్కడ ధాన్యం, బియ్యం ధరలు యీ విధంగా ఉన్నవి.

ధాన్యం. (166 పౌన్లు బస్తా)

అక్కుర్లు	20-4-0
గరికెసన్నాలు	18-11-0-18-14-0
వల్లాయి (దాళ్వా)	16-4-0-16-8-0
కృష్ణకాటుకలు	21-0-0
సన్నకృష్ణకాటుకలు	21-4-0-21-8-0
బంగారుతీగలు	22-0-0-22-8-0
కిచిలీసాంబాలు	22-0-0

బియ్యం (164 పౌన్లు బస్తా)

అక్కుర్లు	రు. 30-8-0
గరికెసన్నాలు	27-0-0
కృష్ణకాటుకలు	33-0-0
సన్నకృష్ణకాటుకలు	33-8-0
కిచిలీసాంబాలు	34 0-0

బియ్యం: (యోగుమతి) పంచితో ప్యాసు 164 పౌన్లు ఇతరరాష్ట్రాలకు పర్‌చార్జి సేలుటాక్సుతో సహా

అక్కుర్లు	33-0-0
గరికసన్నాలు	28-12-0
వల్లాయి (దాళ్వా) ఎర్రని	27-0-0
కృష్ణకాటుకలు	35-8-0
సన్నకృష్ణకాటుకలు	36-0-0
బంగారు తీగలు	37-8-0
కిచిలీసాంబాలు	36-8-0

ఉప్పుడు బియ్యం: (యోగుమతి) పంచితో ప్యాసు 164 పౌన్లు ఇతరరాష్ట్రాలకు పర్‌చార్జి, సేలుటాక్సుతో సహా

అక్కుర్లు	32-8-0
గరికెసన్నాలు	31-8-0-32-0-0
వల్లాయి (దాళ్వా)	30-14-0

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 10.

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 59 12-0

పెట్లబంగారం తులం రు. 87-0-0

మూస బంగారు రు. 85-12-0

సీమవెండి తులం100కిరెడి రు. 159-0-0

చిల్లర ధర రు. 1-11-0

వేరుశనగ

(531 పౌ॥ 1-8 ఎక్సుతోస్తా గిడ్డంగులు మెషిన్-సేల్సుటాక్సుతో సహా) రు 132-166-0-0

వేరుశెనగనూనె ఎక్సుపెల్లర్ విలో 8% (500పౌ) రెడి చిల్లరధర రు. 250-0-0

కొబ్బరినూనె (37½ పౌనులు)

అంబుమార్కు రు. 29-12-9

ఎం ఎస్. బ్రాండ్ డబ్బా 29-12-9

రాలా బ్రాండ్ రు. 29-4-9

ఆముదము

500 పౌనులు గల బారుకు ఒకటికి తిరుపత్తూరు రు. 200-0-0

వేలూరు జూపిటర్ బ్రాండ్ 37½ పౌ. 16-0-9

పందదార

ఫాక్టరీ (224 పౌ) 86-8-9

ఫ్యాన్సీ (133 పౌ) 49-4-9

కాపలెను

బిస్కెట్లు, హారికేన్ లాంచర్లు, సబ్బులు వగైరాలు విక్రయించుటకు దక్షిణ ఇండియాకు ట్రావెలింగు సేల్సుమెన్ కావలెను. నెలకు రు 100/- జీతం, అమ్మకంమీద కమిషన్, 1½ రెట్లు 8-వ తరగతి రైలుఛార్జీలు యివ్వబడును వయస్సు, లోగడ అనుభవం, తెలిసిన ప్రాంతీయభాష, వివరించుచూడాలెనా స్వకీయ పత్రముతో బాటు నెం. 4/1048 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 కు, వ్రాయగోరడమైనది.

ఈ అద్భుతమైన క్రొత్త రేడియో బ్యాటరీని మీ సెట్టుకు వాడిచూడండి

శక్తి ఇమిడియున్నది

కొనుటకు చవుక అయినదీ నమ్మకము గలిగినదీ దీర్ఘకాలము పనిచేయునదీ

EVEREADY MINI-MAX

ఎవరెడీ మినిమాక్సు రేడియో బ్యాటరీలు

వేపవల్ కార్పన్ తయారు

ఇతర రేడియో బ్యాటరీలవలెగాక ఈ "ఎవరెడి" "మినిమాక్సు" రేడియో బ్యాటరీలలో అధికశక్తినిచ్చు పదార్థములు ఎక్కువగా ప్రతి మహాంగుళమునందు యిమిడ్చబడినవి. ఈ పెద్దలు చదువుగానూ, కలువగానూ నిర్మించబడి తక్కువ పైజా బరువును గలిగి యున్నవూ, పూర్తిశక్తినిచ్చి దీర్ఘకాలము పనిచేయునవి.